


సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026

పేజీలు 12






# డిగ్రీ పరీక్షల్లో మైక్రో మాయాజాలం

## యథేచ్ఛగా మాస్ కాపీయింగ్!

**విద్యా వ్యవస్థకు వెన్నెముకలా నిలవాల్సిన పరీక్షలు నేడు ప్రహసనంగా మారుతున్నాయి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలు విద్యా ప్రమాణాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ కరువవడంతో విద్యార్థులు 'మైక్రో జిరాక్స్'ల సాయంతో యథేచ్ఛగా మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతుండటం విద్యావేత్తలను విస్మయానికి గురిచేస్తోంది.**

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్




### పక్కదారి పడుతున్న నూతన విద్యా విధానం

రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. చాలా మంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా ఇతర పనుల్లో ఉంటూ, నేరుగా పరీక్షలకు హాజరవుతున్నారు. సబ్జెక్టుపై అవగాహన లేకపోవడంతో పూర్తిగా కాపీయింగ్‌పైనే ఆధారపడుతున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల నిర్వహణలో జాప్యం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రతిభావంతులైన విద్యార్థులు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకకు వలస వెళ్తున్నారు.

### అధికారుల వైఫల్యంపై నిప్పులు

పరీక్షల నిర్వహణలోనూ, ఫలితాల వెల్లడి లోనూ ఎస్వీయూ ఉన్నతాధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఉన్నత విద్య లో ప్రమాణాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని, నూతన డిప్లమా కోర్సులను ప్రవేశపెట్టి ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మేధావులు కోరుతున్నారు.

### జిరాక్స్ సెంటర్లే 'పరీక్షా' కేంద్రాలు

పరీక్షా సమయం దగ్గర పడగానే విద్యార్థులు కాలేజీల కంటే సమీపంలోని జిరాక్స్ సెంటర్ల వైపే పరుగులు తీస్తున్నారు. మైక్రో జిరాక్స్ లు అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అడ్మిషన్ల కోసం ప్రైవేటు కళాశాల యాజమాన్యాలే విద్యార్థులకు కాపీయింగ్ చేసే స్వేచ్ఛను కల్పిస్తున్నాయని, కనీసం చుట్టపు చూపుగానైనా అధికారులు తనిఖీలు చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### విద్యార్థి సంఘాలు వర్సిటీ ముట్టడికి సిద్ధం..

"మైక్రో జిరాక్స్ లు మాస్ కాపీయింగ్ ఆగిపోవాలి.. పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి" అని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా స్పందన కరువైందని, వెంటనే స్పందించకపోతే విశ్వవిద్యాలయ పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.



# బాలికల వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

పుంగనూరు మేజర్ న్యూస్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతి గృహంలో ఉండి చదువుకుంటున్న 9. 10వ తరగతి విద్యార్థినుల పుస్తక పఠనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకుంటున్న బాలికల చదువుపై దృష్టి పెట్టాలని, ఇంగ్లీష్, సైన్స్, గణిత శాస్త్రం లపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాత్‌రూములు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థినుల ఆరోగ్యానికి,

మిగతా 2లో..





# 110 గ్రామాలలో నాలుగో విడత రీసర్వే

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నాలుగో విడత రీ సర్వే కార్యక్రమం ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రీ సర్వే నాలుగో విడత పై 14 గ్రామాల యొక్క పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో..

## ఐరాల ఎంపీడీఓ ఆఫీసులో



# అధికారుల ఇష్టారాజ్యం



5లో..

- ప్రభుత్వ సొమ్ము ఖర్చుల పేరుతోపక్కదారి
- కాసులిస్తేనే ఫైళ్ళు కదిలేది
- పదినెలలుగా బిల్లులు కోసం పడిగాపులు
- ఎంపిడిఓ కారుపేరుతో నెలకు రూ, 35 వేలు బిల్లు
- పట్టణాలలో నివాసం.. ఐరాల నివాసం పేరుతో హెచ్ ఆర్ ఏ బిల్లు
- కారు రీపేరు పేరుతో కాజేస్తున్న బిల్లులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- సీనియర్ అసిస్టెంట్ బినామీ పేర్లతో కాజేస్తున్న చెక్కులు



## శ్రీ కళ్యాణ వెంకన్న వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి దంపతులు

**- ఆలయం వద్ద ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన అధికారులు**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గరుడ సేవ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు కళ్యాణ వెంకటేశ్వర స్వామి పట్టు వస్త్రాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. శ్రీనివాస మంగాపురంలో జరుగుతున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి చంద్రగిరి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు అర్చకులు ,టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రెండవసారి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు జి. భానుప్రకాష్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు , అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 110 గ్రామాలలో నాలుగో విడత రీ సర్వే

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడిల్, ట్రైనింగ్ ఎస్పీ తరుణ్, ల్యాండ్ సర్వే డిడి జయరాజ్, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, మండల సర్వేలు, మండల వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు, ముగ్గురు ఆర్డీవోలు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగో విడత రీ సర్వే కార్యక్రమం 101 గ్రామాలలో,1,18,360 ఎకరాలలో రీ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతూ ఉందని తెలిపారు. నేడు 9 మండలాలలో 14 గ్రామాలకు సంబంధించిన, రీ సర్వే కార్యక్రమం అమలపై సంబంధిత మండల సర్వేలు, విఆర్ఓ లతో సమీక్షించడం జరిగిందని తెలిపారు, గుడిపాల, చిత్తూరు రూరల్, వెదురు కుప్పం, కార్వేటినగరం, నగిరి, బైరెడ్డిపల్లి, శాంతిపురం, గుడిపల్లి మండలాల రెవెన్యూ అధికారులతో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారుప్రతి రైతు సమక్షంలో రికార్డులను పరిశీలించాలని, గ్రామసభల నిర్వహించాలని జిటి నోటీస్ జారీ చేసి ఈ సర్వే నియమ నిబంధనల మేరకు పూర్తిచేయాలని తెలిపారు ప్రతి రీ సర్వే గ్రామం భవిష్యత్తులో వివాదరహితముగా ఉండాలని తెలిపారు ప్రతి గ్రామం నందు, పట్టా భూమి, ప్రభుత్వ భూమి, డీకేటి భూమి, మొదలైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సర్వేర్లు ఆదేశించారు, గ్రామాలలో విఆర్వోలు, విలేజ్ సర్వేర్లు, మండల సర్వేర్లు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్యేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ - వెబ్ ల్యాండ్ లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర్ణయించిన కాలంలోపల డివిజన్ స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రీసర్వేలో భారీగా తప్పులు దొర్ల కుండ చూడాలని తెలిపారు భూవివాదాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భూవివాదాలతో రైతులు, అధికారులు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా భావితరాలకు నిర్దిష్టమైన హక్కు పత్రాలు అందజేసే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రీసర్వే ప్రారంభించింది. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేలో పొరబాట్లు, తప్పులు పునరావృతం కాకుండా ఈసారి అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పక్కా కొలతలతో భూములను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదుచేసేలా రీసర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతూ ఉందని తెలిపారు. ఏవైనా తప్పులు జరిగితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఆధ్యాత్మిక మహా పాద యాత్రకు అపూర్వ ఆదరణ

- శ్రీ కళ్యాణ వేంకటేశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పణ
- తుమ్మలగుంట నుంచి శ్రీనివాసమంగాపురంకు చెవిరెడ్డి పాదయాత్ర
- ప్రతి పల్లెలో శ్రీవారి సారెకు మంగళ హారతులిచ్చిన మహిళలు





**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహన సేవకు తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం పాతికేళ్లుగా వస్తున్న ఆనవాయితీ. అందులో భాగంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వందలాది మంది భక్తుల నడుమ కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక మహా పాదయాత్రకు అడుగడుగునా అపూర్వ ఆదరణ లభించింది. భక్తుల గోవింద నామస్మరణలు, చెక్కభజనలు, కోలాటాలతో భజన బృందాలు, మహిళల మంగళ హారతుల నడుమ ఆధ్యాత్మిక మహా పాదయాత్ర కన్నులపండువుగా సాగింది. చెవిరెడ్డితో పాటు ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు మహా పాదయాత్రకు వచ్చిన భక్తులు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు.

**ఆలయ అధికారులకు అప్పగింత**

తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి నుంచి చెవిరెడ్డి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను శ్రీనివాసమంగాపురంలోని ఆలయ అధికారులు స్వీకరించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

తుమ్మలగుంట నుంచి ప్రారంభమైన ఆధ్యాత్మిక పాదయాత్రలో కళాకారులు ప్రదర్శించిన కోలాటాలు, చెక్క భజనలు వివిధ రకాల భక్తిపాటలకు ప్రదర్శించిన నృత్యాలు భక్తులు అందరినీ ఆకట్టుకున్నాయి.

## బాలికల వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



విద్యాభ్యాసానికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. వసతి గృహంలో అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి, మెన్యు ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థినులు ఎటువంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా తరచుగా ఏఎన్ఎంలు కంటి పరీక్షలు , ఇతర పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

## గిరిజనుల అభివృద్ధికి కృషి చేయండి

**- గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** విజయవాడ ఉండవల్లి సెక్రటేరియట్‌లో గిరిజన సలహా మండలి చైర్ పర్సన్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన 114. వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మైదాన ప్రాంతంలో నివాసముండే గిరిజనులలో అతి పేదరికం అనుభవిస్తున్న యానాదులకు పక్కా గృహాలు రోడ్లు తాగునీటి సమస్యలు గ్యాప్ లాండింగ్ లో నివాసముండే వారికి ఇంటి పట్టాలు స్మశాన వాటికి దారులు బ్రతకడానికి జీవనోపాధ్యానికి ఒక్కొక్క కుటుంబానికి రెండే సేకరాలు ఉన్నత విద్య గురుకుల పాఠశాలలలో మెరుగైన భోజన వసతి సదుపాయాలు డిగ్రీ వరకు కాలేజీలు మరెన్నో బ్రతికేందుకు. ఉండడానికి మెరుగైన జీవన వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన శాఖ గుమ్మడి సంధ్యారాణి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎంఎం నాయక్ కి క్లుప్తంగా యానాదులు గురించి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దృష్టికి తీసుకొనిపోయి వెంటనే అమలు చేయాలని కోరారు.



## అగస్త్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నేక్కుంది పంచాయితీ కొండ పై వెలసిన ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అగస్త్యేశ్వర స్వామి ఆలయం లో ఫిబ్రవరి 15న మహాశివ రాత్రి 17న రథోత్సవం, 18న అంకురార్పణ,19 దోపు తిరునాళ్ళు నిర్వహించడం జరుగుతుందని,మహాశివరాత్రి సందర్భంగా ముందస్తుగా ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## బ్యాంకులలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయండి



**తిరుపతి, మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా జాతీయ బ్యాంకులలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి ఉన్న ఉద్యోగులకు పని భారం తగ్గించాలని తిరుపతి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు గురువారం రామానుజ సర్కిల్లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయం ముందు ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్ విజయభాస్కర్ల నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి ధనవంత్ కుమార్ మాట్లాడుతూ ఈమధ్య కాలంలో బ్యాంకు ఉద్యోగుల మీద యాజమాన్యం దోపిడీలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ద్వైపాక్షిక ఒప్పందం కు వ్యతిరేకంగా జరుగుతున్నదని చెప్పారు కార్మిక చట్టాలలో మార్పుల పేరుతో యూనియన్లను నిర్వీర్యం చేసే యోచనలో ఉన్నారని పేర్కొన్నారు కొన్ని బ్యాంకులలో నగదు లావాదేవీలను అవుట్సోర్సింగ్ సిబ్బందికి అప్పగించే ఖాతాదారులకు భద్రత లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఇతః ధర్నాలో యూనియన్ నాయకులు జనార్దన్ భాస్కర్ యగ్నేష్ బాబు పవన్ నందగోపాల్ లక్ష్మీపతి రేష్మ నిర్మల దేవి శ్రీనివాసం కేశవరెడ్డి ఆయా బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదాన పథకానికి విరాళం

– ఈవో టీ బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి కడప జిల్లా క్రిష్ణంపల్లి గ్రామ వాస్తవ్యులు జయరాములు దంపతులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిర్వహించబడుచున్న నిత్యాన్నదాన పథకానికి రూ.4లక్షలు ఆలయ కార్యనిర్వాహణాధికారి టి బాపిరెడ్డికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.

# శ్రీకాళహస్తి మహా శివరాత్రి ఉత్సవాలకు బాలకృష్ణకు ఆహ్వానం



– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు.

# టీటీడీకి ఐదు బ్యాటరీ బగ్గీలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** చెన్నైకు చెందిన జీ స్క్వోయర్ రియల్టర్స్ ఎండీ బాలా రామజయమ్ గురువారం ఉదయం టీటీడీకి రూ.33 లక్షల విలువైన ఐదు బ్యాటరీ బగ్గీలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ఎదురుగా ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి తాళాలను అందజేశారు.

# ఎంపీడీఓగా బిపి ఉప్పేంద్ర



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బిపి ఉప్పేంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో జిల్లాప్రజాపరిషత్ చిత్తూరు కార్యాలయం నందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై బైరెడ్డిపల్లి మండల ఎం.పి.డి.ఓ బాధ్యతలు స్వీకరించిన వారికి కార్యాలయ సిబ్బంది హృదయ పూర్వక స్వాగతంపలికారు.

# ప్రతి రైతు విధిగా విశిష్ట సంఖ్య పొందాలి



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని రైతులందరు తప్పని సరిగా ఏపీ అగ్రి స్టాక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకొని రైతు విశిష్ట సంఖ్యను పొందాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు ఈ విశిష్ట సంఖ్యను ముందు ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే అన్ని పథకాలకు ముఖ్యంగా క్రాప్ ఇన్సూరెన్స్, పంట నష్టం ఎరువుల పంపిణీకి కూడా లింక్ చేయడం జరుగుతుంది. ఇదివరకే వ్యవసాయ సిబ్బంది రైతు సేవా కేంద్రా లలో అందుబాటులో ఉన్న రైతులను నమోదు చేసియున్నారు. ఇంకా ఈ విశిష్ట సంఖ్య కొరకు నమోదు చేసుకోని రైతులు మీరే స్వయంగా పై కనబరిచిన వెబ్సైట్లో స్వయంగా నమోదు చేసుకోవచ్చు లేదా వెంటనే మీ ఆర్‌ఎస్కే ఇన్చార్జుల ను కలిసి మీయొక్క వివరాలను ఈ రైతు విశిష్ట సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలని తెలిపారు

# సీఎంఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇన్సిట్యూట్స్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఢిల్లీ వారు విడుదల చేసిన సీఎంఏ ఇంటర్ ఫలితాలలో ఎల్‌బిసి రోడ్డులోని ఎమ రాల్డ్స్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారని ఆ కళాశాల డైరెక్టర్లు ఇ.గిరిధర్, కె.విశ్వనాథ తెలియచేశారు. ఫలితాల్లో ఇంటర్ కోర్సులో 63.74 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు ఎం.నవ్య సాయి 477, జి.అజయ్‌కుమార్ 447, పి.దేవాన్ 428, ఎం.ఉదిత 427, టి.తరుణ్ తేజ్ 427, డి.ఉదయ్ కిరణ్ 424, ఎల్.భాను ప్రకాష్ రెడ్డి 413 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచార న్నారు. ఈ మేరకు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

# ఎండి పుత్తూరులో టిడిపి మహిళ కార్యకర్త మృతి

– నివాళులర్పించిన బొజ్జల రిషిత రెడ్డి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎండి పుత్తూరు గ్రామం మునిరామిరెడ్డి రాము భార్య వేదవతి మరణించారు. వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, పి చిరంజీవులు నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగా ఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొరస్వామి, రమేష్, రవి రెడ్డి పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

– టీడీపీ జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం లకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టీడీపీ జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి తెలిపారు. గురువారం చిత్తూరు జిల్లా నుండి పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరుతున్న 121 మంది ముస్లింలందరికీ తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ అల్లా దయతో వారి ప్రయాణం సుఖప్రదంగా సాగాలని, మీ ప్రార్థనలు ఫలించాలని కోరుకుంటునాన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు, విజయవాడను ఎంబార్కేషన్ పాయింట్‌గా ఎంచుకున్న ప్రతి హజ్ యాత్రికుడికి ప్రభుత్వం ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, 2025లో యాత్రకు వెళ్లిన యాత్రికుల ఖాతాల్లోకి ఇప్పటికే ఈ మొత్తాన్ని జమ చేయడం జరిగింది. అలాగే కడప విజయవాడలలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, అంతే కాదు ముస్లిం సంక్షేమం కోసం ఉర్దూ విశ్వవిద్యాలయం, రొట్టెల పండుగకు రాష్ట్ర పండుగ హోదా వంటి నిర్ణయాలతో పాటు, ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం అందిస్తున్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం జిల్లా టీడీపీ విభాగం తరపున యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని, పవిత్ర మక్కా మదీనాలో మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ జిల్లా కార్యదర్శి అక్తర్ భాషా ఖలేషా ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫిరోజ్ బాయ్, టౌన్ బ్యాంకు డైరెక్టర్ అన్వర్ బాయ్ ,టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహనరాజ్, జిల్లాపార్టీ అధికారప్రతినిధి శశికర్, జిలానీ, బాషాబాయ్ పాల్గొన్నారు.

# సమ్మెకు ఏపీ ఎన్జీవోల భారీ సంఘీభావం

– కలెక్టరేట్ వద్ద గర్జించిన ఉద్యోగ లోకం



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, దాని అనుబంధ సంఘాల పిలుపు మేరకు నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెకు తిరుపతి జిల్లా ఉద్యోగ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మరియు జేఏసీ సభ్య సంఘాల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు తన కార్యవర్గంతో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘు, సహాధ్యక్షులు శ్రీనివాసులు, స్టేట్ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి రాధ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు తిరుపతి నగర అధ్యక్షులు లలిత్ కుమార్, శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షులు చెంచురత్నం, చంద్రగిరి తాలూకా అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శి స్వర్ణలత కార్యనిర్వాహక కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు హిమగిరి, సంయుక్త కార్యదర్శి శ్రీరాములు, నగర కార్యవర్గ సభ్యులు తిరుపతి జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేశారు.

# ఉపాధ్యాయురాలిపై ఆటోవాల దాడి



**గూడూరు, మేజర్‌న్యూస్:** పాఠశాల విధులకు వెళ్లే క్రమంలో ఉపాధ్యాయురాలుపై ఆటోవాల దాడి తీవ్ర సంచలనం రేపింది. గురువారం ఉదయం గూడూరు నుంచి బాలాయపల్లి మండలం గొట్టికాడు ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు ఆటోలో ఎక్కిన ఉపాధ్యాయురాలిపై మార్గ మధ్యంలో డ్రైవర్ వెంకటరమణ కత్తితో దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించుకు వెళ్లారు. ఈ క్రమంలో ఉపాధ్యాయురాలు తీవ్రంగా గాయపడినా డ్రైవర్‌తో కలబడడం ఆమెను అందరూ అభినందిస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటనా స్థలికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. సంఘటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయురాలు ఇచ్చిన సమాచారం దగ్గరలోని సిసి టివిల నుంచి సేకరించిన దృశ్యాల ఆధారంగా మూడు గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకున్నారు. జిల్లా అదనపు ఎస్పి సౌజన్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకోవడంపై సిబ్బందిని అభినందిస్తూ ఉపాధ్యాయురాలి ధైర్యాన్ని అభినందించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గూడూరు రూరల్ పోలీసు అధికారులు సిబ్బందిని అభినందించారు. పోలీసులకు ధన్యవాదాలు: ఉపాధ్యాయురాలిపై దాడి ఘటనలో పోలీసులు నిందితుడిని చాకచక్యంగా గంటల వ్యవధిలోనే పట్టుకోవడం పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరిగిందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాటకం తిరుమలయ్య పేర్కొన్నారు. పోలీసుల చర్య మహిళా ఉపాధ్యాయుల్లో ధైర్యం నింపిందని ఉపాధ్యాయుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీకి నూరు శాతం ఫలితాలు తీసుకురావాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి కోరారు. గురువారం ఉదయం మండలం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్లకూరు జ్యోతి వే బ్రిడ్జి వద్ద మండల పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో నాయకులు సమన్వయంతో పని చేయాలని గ్రూపులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకురావాలనిసూచించారు. సమస్యలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వాటిని సత్వరం, పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి, మండలం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, 7వ క్లస్టర్ ఇంచార్జ్ పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, సతీష్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు మేకల కుమార్‌యాదవ్, యశ్వంత్, కీరవాణి, త్రివిక్రమ్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సమస్యలపై మంత్రికి వినతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** మైనారిటీల సమస్యలపై ఎంఎల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి సంబంధిత మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం నందు మైనారిటీ సంక్షేమ,న్యాయ శాఖ మంత్రి ప్రత్యేక ఛాంబర్ నందు నాస్యం మహమ్మద్ ఫరూఖ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మైనారిటీల సమస్యలపై చర్చించారు. అనంతరం ఏపీఈఎంసిఎల్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి డిపార్ట్మెంట్ డైరీలను మంత్రికి, ఎమ్మెల్సీకి అందజేశారు.

# పదో తరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్ పంపిణీ



**పెనుమూరు, మేజర్ న్యూస్:** పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక సర్పంచ్ ఐరాల మురళి కుమార్ రెడ్డి దాతృత్వంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ మండలంలోని ఉగ్రాణం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి చదువుతున్న 32 విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాల పేరు నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది తిరుపతి రూటు బస్సు.. దీని యవ్వారం తుస్సు.. తుస్సు..!

### బస్సు ఉన్నా.. ప్రయోజనం సున్నా!!

### అత్యవసర పనులకు అక్కరకు రాని ఆర్టీసీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇటీవల ప్రారంభించి, కొనసాగుతున్న ఆర్టీసీ తిరుపతి బస్సు సర్వీసుల సేవలపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అందుబాటులో బస్సు ఉన్నా అక్కరకు రాక పోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికులకు అందుబాటులో మెరుగైన ఆర్టీసీ సేవల కల్పనే ధ్యేయంగా ప్రారంభించామన్న పాలకులు, అధికారుల ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప క్షేత్ర స్థాయిలో ఆర్టీసీ సేవలు అందకపోవడంపై కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శిస్తున్నారు. అందిన వివరాల మేరకు ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉండేలా కూటమి ప్రభుత్వం చిట్టమూరు మండల ప్రజలకు వాకాడు డిపోకు చెందిన బస్సు సర్వీసును కోట నుండి చిట్టమూరు మీదుగా తిరుపతి వరకు ఏర్పాటు చేశారు.ఆర్టీసీ తిరుపతి రీజనల్ మేనేజర్ నరసింహులు, వాకాడు డిపో మేనేజర్ పెంచలయ్య, పలువురు ఆర్టీసీ అధికారులు,తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,పెద్ద ఎత్తున పాల్గొన్న మండల నాయకులతో కలిసి 2025 ఏప్రిల్ నెలాఖరులో పండుగ వాతావరణంలో బస్సు సర్వీసును ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఈప్రాంత ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఆర్టీసీ సేవలను అందుబాటులో ప్రయాణికులకు మెరుగైనసేవల కోసం సర్వీసును పునరుద్ధరించి, ప్రారంభించామన్నారు. జిల్లాస్థాయి కార్యాలయాలకు వెళ్లే అర్జీదారులు, తిరుపతిలోని పలు ఆసుపత్రిల్లో వైద్య సేవలకు రోగులు, బంధువులు వెళ్ళేందుకు ఉపయోగంగా ఉంటుందని భావించారు. ప్రతి రోజూ కోట నుండి వయా చిట్టమూరు, నాయుడుపేట మీదుగా తిరుపతి వరకు రెండు ట్రిప్పుల సర్వీసులను ఏర్పాటు చేశారు. ఉదయం




6,మధ్యాహ్నం 12 గంటలకు కోట నుండి బయలుదేరే సర్వీసు ఉదయం 6.30,మధ్యాహ్నం 12.30 గంటలకు చిట్టమూరు నుండి బయలు దేరుతోంది. ఈ బస్సు తిరుపతిలో ఉదయం 9 గంటలు, సాయంత్రం 6 గంటలకు తిరిగి బయలుదేరి కోటకు చేరుకుంటుంది. ఇదే తరహాలో మరో బస్ సర్వీసును కోట నుండి దుగ్గరాజుపట్నం వయా మల్లాం, నాయుడుపేట మీదుగా తిరుపతి వరకు రెండో సర్వీసును గత కొంత కాలంగా నడుపుతున్నారు. తిరుపతి జిల్లాలో చిట్టమూరు, వాకాడు మండలాలు విలీనం అయిన తర్వాత ఈ బస్సు సర్వీసు సేవలు మరింత అవసరం, అందుబాటులో ఉంటుందని అందరూ ఆశించారు. అయితే అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి అన్న చందంగా ఈ బస్సుల సేవలు అవసరమైన ప్రాంతాలకు అందకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుబాటులో బస్సు ఉన్నా అవసరానికి ఉపయోగపడని సర్వీసు ఎందుకని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. కొత్తగుంట నుండి నాయుడుపేట వరకు 3 స్టేజీలు మరో 3 వరకు ప్రధాన బస్‌స్టాప్‌లు ఉన్నాయి. ఎక్స్ప్రెస్ సర్వీస్‌లుగా నడుస్తున్న తిరుపతి బస్సులు కొత్తగుంట తరువాత ఎల్లసిరిలో మాత్రమే నిలుపుతుండడం తరువాత బస్టాప్‌ల వద్ద ఆపకపోవడంతో ఆ ప్రాంత ప్రయాణికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎల్లసిరి తరువాత హిస్ట్రోలు బస్‌స్టాప్ 15 గ్రామాలకు కూడలి ప్రాంతం. ఆయా గ్రామాలకు చెందిన వారు హిస్ట్రోల్ కేంద్రంగా నిత్యం వందలాది మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. కొత్తగుంట, ఎల్లసిరితో పాటు పలు పల్లె ప్రాంత వాసులకు హిస్ట్రోలు ప్రధాన కూడలిగా ఉన్న నేపథ్యంలో బస్ సర్వీస్ సేవలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పేర్కొన్నారు. పల్లె ప్రాంతాలకు కూడలిగా ఉన్న హిస్ట్రోలు వద్ద తిరుపతి బస్సు స్టాపింగ్ ఉండేలా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# భరద్వాజ తీర్థం బావికోనేరులో చేపలు మృతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో భరద్వాజతీర్థం బావిలో చేపలు చనిపోయి దుర్గంధమయిన వాసన వస్తుంది. దేవస్థానం అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు, భక్తులు కోరుతున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భరద్వాజ తీర్థంలో బావిలో భక్తులు తాకిడి ఎక్కువగా ఉంటుంది. వెంటనే దేవస్థానం అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, భక్తులు కోరుతున్నారు.



# 17న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఈనెల 17 నుంచి రాష్ట్రస్థాయి చదరంగం పోటీలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడ పార్థికార సంస్థ ఆదేశాల మేరకు క్రీడా క్యాలెండర్ 2026లో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో చేపడుతున్నట్లు తెలియజేశారు. 17న జిల్లా స్థాయి టోర్నమెంటు ఎంపికలు నిర్వహిస్తారని, 21 22 తేదీలలో ఎంపికైన వారికి రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో అండర్ 13, 15, 17, 19 బాలబాలికలు అర్హత ప్రమాణాలు, వయోపరిమితి, పోటీ నియమాలకు సంబంధించి పూర్తి వివరాలు శాప్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఖతీవవఝ యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 90596 06346, 99668 82029, 91772 34298 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# వైఎస్ గేటులో మూతపడిన ఇండియన్‌బ్యాంకు ఏటియం

### అవస్థలు పడుతున్న ఏటియం వినియోగదార్లు

**ఐరాల, (మేజర్‌న్యూస్):** ఇండియన్ బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం కారణంగా ఐరాల మండలం కమినాయనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఏటియం వినియోగదారుల సౌకర్యార్థం ఇండియన్ ఏటియంను ఏర్పాటు చేసినారు. అయితే ఇండియన్ బ్యాంకు అధికార్లు నిర్లక్ష్యం వైఖరి అవలంభించడం చేత సుమారు గత ఆరునెలలుగా ఇండియన్ ఏటియం మూతపడడంతో పలువురు ఏటియం కార్డు వినియోగదారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇండియన్ బ్యాంకు ఏటియం 24గంటలు ఏటియం వినియోగదారులకు అందుబాటులో ఉండాలనే దృడకల్పంతో ఏర్పాటు చేసినారు. అయితే ఏమైందో ఏమోకానీ ప్రతిరోజు ఏటియం వినియోగదార్లు అత్యవసరంగా నగదు అవసరమని ఏటియంకు వస్తే మూతపడడం చేత నిరుత్సాహంగా తిరుగు ముఖం పట్టుతున్నారు. కమినాయనపల్లి, గ్రామ పంచాయతీ ప్రజలే కాకుండా ఎర్రేపల్లి, కోళపల్లి, పుల్లూరు, యం.పైపల్లి, పుత్రమద్ది, మిట్టూరు ముదిగోళం, ఎగువచవటపల్లి తదితర గ్రామపంచాయతీ పరిధిలోఉన్న ప్రజలు వైఎస్ గేట్‌కు వివిధరకాల పనులు మీద ప్రతి నిత్యం రావడం ఆనవాయితీగా మారింది. ప్రజలు అత్యవర నగదు కోసం వైఎస్ గేట్ నందు ఉన్న ఏటియంను వినియోగించుకునేవారు. వైఎస్ గేట్ నందు ఏ1 ఏటియం, ఇండియన్ ఏటియం 24గంటలు అందుబాటులో ఉండేవి. వైఎస్ గేట్ నందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉంది. ప్రస్తుతం ఇండియన్ బ్యాంకు ఏటియం మూతపడడం కారణంగా ప్రజలు అసంతృప్తితో తిరిగి వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం వైఎస్ గేట్‌లో ఒకే ఒక ఏ1 ఏటియం పనిచేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధించిన జిల్లాస్థాయి అధికార్లు స్పందించి వైఎస్‌గేట్‌లో మూతపడిన ఇండియన్ ఏటియంను పునః ప్రారంభించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.




# నెల్లూరు జిల్లా పోలీసులకు అభినందనలు


### యుటిఎఫ్ నాయకురాలు జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గూడూరు, బాలాయపల్లి మండలం గొట్టికాడు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉన్న హరితపై క్యాబ్ డ్రైవర్ చేసిన దాడిని మూడు గంటలలో ఛేదించి నింతుడుని అరెస్టు చేసిన నెల్లూరు ఏఎస్పి పోలీస్‌కి వారి సిబ్బందికి యుటిఎఫ్ తిరుపతి జిల్లా ఉమెన్ కమిటీ వింగ్ కన్వీనర్ ఎం.జయంతి అభినందనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ మహిళ టీచర్లు విధి నిర్వహణకై అపరిచిత వాహనాలను ఆశ్రయించకుండా, తమరు ధరించే ఆభరణాలు విషయంలో మరింత అప్రమతతో ఉంటూ మిమి హ్యాండ్ బ్యాగుల్లో పెప్పర్‌స్ప్రే వంటి వాటిని ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రయాణించడం మంచిదని తెలియజేశారు.

# జాతీయ సమైఖ్యత, పర్యావణపై సైకిల్ యాత్ర

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా జాతీయ సమైఖ్యత, పర్యావరణ పరిరక్షణ, శారీరక ధృడత్వంతో పాటు తీర ప్రాంతాల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో వందేమాతరం పేరుతో సీఐఎస్‌ఎఫ్ సైక్లోథాన్ 2026 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ మధుసూదన్‌రావు వెల్లడించారు. కలత్తాలో జనవరి 28వ తేదీ ప్రారంభించిన సైక్లోథాన్ సైకిల్‌ర్యాలీ బుధవారం సాయంత్రం ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు చేరుకుంది. దీంతో కేంద్ర భద్రతదళ అధికారులతో పాటు స్థానిక అధికారులు సైక్లోథాన్ ర్యాలీలో వచ్చిన భద్రతా దళ అధికారులను ఘనంగా స్వాగతం పలికారు. సీఐఎస్‌ఎఫ్ బలగాలతో కలిసి డీఎస్పీ చెంచుబాబు మొక్కలు నాటారు. గురువారం ఉదయం సైక్లోథాన్ సైకిల్ ర్యాలీని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఘనంగా వీడ్కోలు పలికారు. కమాండెంట్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ కేంద్రభద్రతాదళాలు గత నెల రెండు బృందాలుగా ఏర్పడి ఒకబృందం పశ్చిమబెంగాల్ నుంచి ఇంకో బృందం గుజరాత్ నుంచి సైక్లోథాన్ ర్యాలీని ప్రారంభించారన్నారు. 9రాష్ట్రాలు 6550 కిలోమీటర్లు మేరకు ఈర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు బృందాలు ఫిబ్రవరి 22వ తేదీ నాటికి కేరళలోని కొచ్చిలో కలిసి ర్యాలీని పూర్తి చేస్తారన్నారు. సైక్లోథాన్ ర్యాలీలో భద్రత దళాలకు సంబంధి ంచి 66మంది మహిళలు, పురుషులతో పాటు వీరి కి సపోర్టింగ్‌గా మరో 37మంది ర్యాలీలో పాల్గొంటున్నట్లుగా వెల్లడించారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో పర్యటించి మత్స్యకారులకు పర్యావరణంతో పాటు అక్రమ రవాణాను నివారించేందుకు చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదే విధంగ వందేమాతరం గీతం 150సంవత్సరాల సందర్భంగా సైక్లోథాన్ ర్యాలీని వందేమాతరం పేరుమీద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, కమాండెంట్ పర్యవేక్షలో జరుగుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీహరికోట మెరైన్ ఎస్‌ఐ వెంకటయ్య, సిబ్బంది, సూళ్లూరుపేట ఎస్‌ఐ బ్రహ్మనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్వీయూ స్నాతకోత్సవం వెబ్‌సైట్ మొరాయింపు


### నోటిఫికేషన్ ఇచ్చినా అందని సమాచారం
### అప్లోడింగ్‌లో సాంకేతిక లోపాలు
### దూర ప్రాంతాల నుంచి వచ్చి వర్సిటీ చుట్టూ తిరుగుతున్న వైనం
### సమన్వయ లోపంపై విద్యార్థి సంఘాల మండిపాటు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యా కుసుమాలు తమ పట్టాలను అందుకోవాల్సిన శుభతరుణం కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తున్న విద్యార్థులకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) పరీక్షల విభాగం చుక్కలు చూపిస్తోంది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్నాత కోత్సవానికి ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియలో నెలకొన్న సాంకేతిక అడ్డంకులు విద్యార్థులను నరకయాతనకు గురిచేస్తున్నాయి.



**వెబ్‌సైట్ అడ్డంకులు..అందని సమాచారం...** గతంలో 'సూర్య' దినపత్రికలో ప్రచురితమైన కథనాలకు స్పందించి అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, దానిపై సరైన ప్రచారం నిర్వహించడంలో విఫలమయ్యారు. 13జిల్లాల పరిధిలోని వేలాది మంది విద్యార్థులకు సమాచారం అందక ఇబ్బంది పడుతుంటే, అప్లై చేద్దామని వెబ్‌సైట్ ఓపెన్ చేసిన వారికి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా గతంలో ఉన్న కొన్ని కోర్సులు ప్రస్తుతం ఆయా కళాశాలల్లో ఎత్తివేయడంతో, ఆ డేటా వెబ్‌సైట్‌లో కనిపించక సర్టిఫికెట్లు అప్లోడ్ చేసే ఆప్షన్ రావడం లేదు.

**నిరాశతో వెనుదిరుగుతున్న విద్యార్థులు...** శ్రీకాకుళం, విజయనగరం వంటి సుదూర ప్రాంతాల నుంచి వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని తిరుపతికి వస్తున్న విద్యార్థులకు వర్సిటీ పరిపాలనా భవనంలోనూ సరైన సమాచారం అందడం లేదు. "ముందుగానే ఆన్‌లైన్ పేమెంట్ చేయించుకుని, తీరా అప్లోడ్ చేసే సమయానికి వెబ్‌సైట్ మొరాయించడం ఏంటని" విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులుగా ఈ సమస్యతో సతమతమవుతున్నా, ఉన్నతాధికారులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



**టాటా కన్సల్టెన్సీతో సమన్వయం ఏది.?** యూనివర్సిటీ సాంకేతిక కార్యకలాపాలను పర్యవేక్షించే టాటా కన్సల్టెన్సీ ఏజెన్సీ, వర్సిటీ పరీక్షల విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో గవర్నర్లు కూడా స్నాతకోత్సవాలకు దూరంగా ఉండటంపై చర్చలు జరిగిన నేపథ్యంలో, కనీసం ఈసారైనా ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.

**పరిపాలనా భవనం ముట్టడికి హెచ్చరిక...** వర్సిటీ అధికారులు వెంటనే స్పందించి, టీసీఎస్ ప్రతినిధులతో చర్చించి ఒకటి రెండు రోజుల్లో వెబ్‌సైట్ సమస్యను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన నిలిచి పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# ఐరాల ఎంపీడీఓ ఆఫీసులో అధికారుల ఇష్టారాజ్యం



**ఐరాల, మేజర్‌న్యూస్:** గ్రామీణప్రాంతాల ప్రజలకు మండలస్థాయి అధికార్లు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా చూడడమే కాకుండా అభివృద్ధి పథంలో నడపాడపాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలుజారీ చేస్తున్నప్పటికీ ఐరాల మండలస్థాయి అధికార్లు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదేశాలు,నిబంధనలు పక్కన పెట్టి వారి ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని సర్వత్రా ఆరోపణలున్నాయి. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విధులు నిర్వ్వహిస్తున్న ఇద్దరు అధికార్లు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ పెత్తనం చలాయిస్తున్నారని కార్యాలయ సిబ్బంది విమర్శిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండలఅభివృద్ధి అధికారిగా ఎ.చంద్రశేఖర్ రెడ్డి, సూపర్‌డెంట్‌గా ఎస్ఎం.భువనేశ్వరి, సీనియర్ అసిస్టెంట్‌గా జె.ఈశ్వర్, జూనియర్ అసిస్టెంట్ నారాయణ,టైపిస్టు రాజు,ఆర్‌డబ్ల్యుఎస్ పంపుమెకానిక్ అటెండర్‌గా జయకృష్ణ విధులు నిర్వహిస్తున్నారు. అయితే జిల్లాప్రభుత్వ అధికార్లు పట్టించుకోక పోవడం చేత మండల అభివృద్ధి అధికారి, సీనియర్ అసిస్టెంట్‌లు కలసి ప్రభుత్వ సొమ్మును వివిధ రకాల బిల్లులు పేరుతో కాజేసి ఖజానా కాళీ చేస్తున్నారని కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పేర్లు చెప్పటానికి ఇష్టపడని కొందురు సిబ్బంది మేజర్‌న్యూస్‌కు వెల్లడించారు. ఎంపీడీఓ ద్విచక్రవాహనంలో తిరుగుతూ అత్యవర సమయంలో అప్పుడప్పుడు సొంతకారును ఉపయోగించుకొని అద్దెకారు పేరుతో ప్రతి నెల ప్రభుత్వానికి రూ.35 వేలు ట్రావెల్స్ అలవెన్స్ బిల్లులు పెట్టి దుర్వినియోగం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ప్రతి నెల కారు రిపేర్లు పేరుతో బిల్లులు కాజేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే మండల పరిషత్ జనరల్, నిధులు మంజూరు అవుతుం. అనిధులును వివిధరకాలగా బిల్లులు చెక్కు రూపంలోపెట్టి ఎంబుక్ రికార్డు చేసి నగదు డ్రా చేసి దుర్వినియోగం చేస్తున్నట్లు సర్వత్రావిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైకోర్టుకేసులు ఖర్చులుపేరుతో వేలరూపాయలు బిల్లులు కాజేస్తున్నట్లు సమాచారం. అలాగే సీనియర్ అసిస్టెంట్ బినామీ పేర్లతో చెక్కులు తయారు చేసుకొని నిధులు దుర్వినియోగం చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కార్యాలయం మెయింటెన్స్, స్టేషనరీల పేరుతో లక్షల రూపాయలు కాజేసినట్లు కార్యాలయ సిబ్బంది బహిరంగగా చెప్పుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసే అభివృద్ధి పనులు చేపట్టిన సకాలంలో బిల్లులు పెట్టడంలో జాప్యం చేస్తున్నారని తెలిసింది. కొందరు వివిధరకాల బిల్లులు కోసం గత పది నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితాలు లేవని కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చెయ్యి తడిపితేనే చెక్కులు రాస్తామని సీనియర్ అసిస్టెంట్ బహిరంగంగా డిమాండ్ చేస్తున్నట్లు సిబ్బంది చేప్పుతున్నారు. మామూళ్లు ఇవ్వలేదంటే ఎదోఒక కొర్రి పెట్టడం అనవాయితీగా మారిందని ఆరోపిస్తున్నారు. ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెంట్‌లు కలసి గ్రామీనా ప్రాంతాలలో ఉన్న చేతి పంపులు మరమ్మతులు పేరుతో బిల్లులు పెట్టి లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని తెలుసింది. ఎంపీడీఓ, సీనియర్అసిస్టెంట్, సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టులకు మధ్య ప్రభుత్వం నుంచి చెక్కులు ద్వారా కాజేసిన బిల్లులు పంచుకోవడలో మనస్పర్థలు నెలకొన్నాయని తెలిసింది. ఐరాల ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెంట్‌లు చేత ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా ఖజానా కాళీ చేస్తున్నారని కార్యాలయ సిబ్బంది ఆరోపిస్తున్నారు. అదేవిధంగా జనరల్ నిధులలో పలురకాలగా బిల్లులు పెట్టుకొని దుర్వినియోగం, చేస్తున్నారని తెలిసింది. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికార్లు స్పంంచి ఐరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలు, అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికార్లు కార్యాలయ ఎం బుక్, జి ఎస్టీ బిల్లలు వంటి రికార్డులుపై సమగ్రమైన విచారణ జరిపి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని పలువురు మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయలేదుసీనియర్ అసిస్టెంట్ జె.ఈశ్వర్ ఐరాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎటువంటి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయలేదని సీనియర్ అసిస్టెంట్ జె.ఈశ్వర్ స్పష్టం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహణపై అవగాహన లేని సిబ్బంది ఉన్నారు.క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న సిబ్బంది చేయాల్సిన పనులు నేను బాధ్యత తీసుకొని విధులు నిర్వహించడం కారణంగా నాకు గిట్టని వారు నాపై తప్పుడు ఆరోపణలు చేసినారు. జనరల్ నిధులు బినామీ పేర్లతో చెక్కులు రూపంలో నగదు కాజేయలేదని, అదనపు ఖర్చులు చేయలేదని సీనియర్ అసిస్టెంట్ జె.ఈశ్వర్ వివరణ ఇచ్చారు.



## శివయ్య బ్రహ్మోత్సవాలకు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. దక్షిణకాశీగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో వైభవంగా జరుగుతున్న మహాశివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.

## స్నాతకోత్సవాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో నిర్వహించే 63, 64, 65, 66, 67, 68 స్నాతకోత్సవాలకు విద్యార్థుల నుంచి స్వీకరించే దరఖాస్తులను మార్చి 10 వరకు పొడిగించినట్లు పరీక్షల డీన్ ఆచార్య సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్నాతకోత్సవంకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మార్చి పదో తేదీ ఐదు గంటల లోపు చేసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని ఎస్వీయూ పరిధిలోని అన్ని కళాశాలలకు తెలియజేయాలని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజమాణిక్యం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## వాహనాల వేలం వాయిదా

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మద్యము అక్రమ రవాణాలో పంజాణి పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన కేసులలోని 9 ద్విచక్రవాహనములు, ఒక కారును నేటి ఉదయం 10 గంటలకు పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ ఆవరణలో చిత్తూరు ఎక్సైజ్ సూపర్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం కార్యక్రమాన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడము జరిగిందని పెద్దపంజాణి ఎస్ఐ మారెప్ప తెలిపారు. తదుపరి వేలం తేదీ తెలియపరుస్తామన్నారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా టిక్కెట్లు విక్రయాలు

### ఈఓ టీ.బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా స్థానిక భక్తుల సౌకర్యార్థం మహాశివరాత్రి రెండు రోజులు ముందుగా ఒక ప్రత్యేక కౌంటర్ ద్వారా ప్రత్యేక టిక్కెట్ మంజూరు చేశామని ఈఓ టి.బాపిరెడ్డి తెలిపారు. స్థానిక భక్తులకు మరింత సౌకర్యంగా టిక్కెట్‌లు తీసుకొనుటకు మూడురోజులు ముందుగానే మూడు కౌంటర్‌ల ద్వారా కొనుగోలు చేసుకొనుటకు దేవస్థానం అధికారులు కౌంటర్లు ఏర్పాటు చేశారు. 12.02.2026 ఉదయం 6గంటల నుండి రాత్రి 8వరకు, 13న ఉదయం 6గంటల నుండి రాత్రి 8 వరకు, 14న ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ దిగువ తెలిపిన కౌంటర్‌ల యందు టిక్కెట్ మంజూరు చేయబడును. సెంట్రలైజ్డ్ కౌంటర్స్ (నూతన కౌంటర్స్)లోని సేవకౌంటర్‌లో కౌంటర్‌నెంబర్-2లో భక్త కన్నప్ప సధన్, శ్రీ ప్రసన్న వరదరాజ స్వామి అతిధి గృహం వద్ద ఇక్కట్లు భక్తులకు విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కౌంటర్‌లో స్థానిక భక్తులు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని సమర్పించి టిక్కెట్ తీసుకొనవచ్చును. ఒక ఆధార్ కార్డ్‌కి ఒక టిక్కెట్ మాత్రమే స్థానిక భక్తులకు మాత్రమే ఇస్తారు. ఈ విషయమై స్థానిక భక్తులకు తెలియపరుచుటకు విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## తిరుపతి తాగునీటి సమస్యకు హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్ త్వరగా పూర్తి చేయండి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆరణి వినతి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి, తిరుమల తాగునీటి కొరత తీర్చేందుకు హంద్రీ-నీవా సుజల స్రవంతిపథకం ద్వారా కళ్యాణి డ్యాంకు నీరందించడంతోపాటు గాలేరు-నగరి సుజల స్రవంతి ద్వారా బాలాజీ రిజర్వాయర్‌కు నీరు అందించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. తక్షిణ నీటి అవసరాల కోసం 85 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో గురువారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి, తిరుమలతాగునీటి కొరతపై మాట్లాడారు. తిరుపతి నగరానికి తాగునీరు అందించే వ్యవస్థ 30 ఏళ్ళ కిందటిదని ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీసుకెళ్ళారు. నగర జనాభా త్వరిత గతిన పెరిగి ప్రస్తుతం లక్షపది వేల ఇళ్ళులే కాకుండా ఆస్పత్రులు, విద్యాసంస్థలు, హెటల్స్, హోమ్ స్టే, ఇతర వాణిజ్య సంస్థలు భారీగా పెరిగాయని ఆయన చెప్పారు. దీంతో తిరుపతిలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నామని ఆయన సభ దృష్టికి తీసుకెళ్ళారు. కాగా ప్రస్తుతం తిరుపతి 68 ఎంఎల్‌డి, తిరుమలకు 20 ఎంఎల్‌డి నీటిని తెలుగుగంగా, కళ్యాణి డ్యాం ద్వారా అందిస్తున్నట్లు ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. తెలుగు గంగ నుంచి నీటి తరలింపు పెంపుకు ఎండి పుత్తూరు నుంచి మంగళంవరకు నిర్మంచ తలపెట్టిన రెండవ పైప్‌లైన్ పనులకు టిటిడి నలభై కోట్లు కేటాయించగా ఐదు కోట్లు టిటిడి విడుదల చేసి 35 కోట్ల రూపాయల విడుదలను టిటిడి పెండింగ్‌లో ఉంచిందన్నారు. ప్రస్తుతం ఉన్న పంపింగ్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ ఆధునీకరించి హయ్యర్ డయామీటర్ పైపులు, ట్యాంకుల సహాయంతో మిట్ట ప్రాంతాలకు కూడా తగిన ప్రెషర్‌తో నీటిని అందించేందుకు టిటిడి ఇవ్వాల్సిన 35 కోట్లకు తోడు అదనంగా 50 కోట్లు మంజూరు చేయాలని అసెంబ్లీ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభ్యర్థించారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా కళ్యాణిడ్యాంకు నీటిని అందించే పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూలపల్లి చెరువు వద్ద శంఖుస్థాపన చేశారని ఈ పనులను వీలైనంత వేగంగాపూర్తి చేయాలన్నారు. అలాగే గాలేరు-నగరి సుజల స్రవంతి పథకం ద్వారా బాలాజీ రిజర్వాయర్‌కు నీటిని అందించే కార్యక్రమానికి సంబంధించి అటవీ శాఖ అనుమతులను పొందేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ చొరవ చూపి పరిష్కరిం చాలని ఆయన కోరారు. దీనిపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇస్తూ పుణ్యక్షేత్రమైన తిరుపతి, తిరములకు తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారని త్వరలో హెచ్ఎన్ఎస్ఎస్‌కు టెండర్లు పిలిచి కళ్యాణి డ్యాంకు నీరందించే ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. అలాగే జిఎన్ఎస్ఎస్ భూసేకరణ, అటవీ అనుమతుల సమస్య ఉన్నా బాలాజీ రిజర్వాయర్, మల్లెమడుగు రిజర్వాయర్‌లకు నీరు నింపే పనులను వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు.

## వెట్టి చాకిరి వ్యవస్థను నిర్మూలించాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** వెట్టిచాకిరి వ్యవస్థను నిర్మూలించాలని వాకాడు మండల అధికారులు తెలిపారు. గురువారం ఏఆర్‌డి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన స్వర్ణోత్సవాలు కార్యక్రమంలో సందర్భంగా గోడ పత్రికలను మండలాధికారులు, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీక్ష సాయిప్రసాద్, సబ్‌ఇన్స్పెక్టర్ నిఖిల్‌బాబులు ఆవిష్కరించారు. వారు మాట్లా డుతూ దేశంలోని వెట్టి చాకిరి నిర్మూలన చట్టం వచ్చి 50 సంవత్సరాలు వచ్చిందన్నారు. మండలంలోని బలవంతంగా వెట్టిచాకిరి చేయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఏఆర్‌డి సంస్థ కోఆర్డినేటర్లు కోటేశ్వరి, భువనేశ్వరిలు అధికారులకు డైరీలు, గోడ పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.



## రెవెన్యూ క్లీనిక్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి పరిష్కారం

**సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి**




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట డివిజన్ పరిధిలోని భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాయుడుపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం భారీ స్థాయిలో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహించారు. నాయుడుపేట, ఓజిలి, మరియు పెళ్ళకూరు మండలాలకు సంబంధించిన ఉమ్మడి క్లినిక్ కావడంతో ఉదయం నుంచే రైతులు పెద్ద ఎత్తున కార్యాలయానికి తరలివచ్చారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు , ఉమ్మడి క్లినిక్‌కు సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరై, మూడు మండలాల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తమ భూ సమస్యల కోసం పదే పదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపాలని తహసీల్దార్లను, సిబ్బందిని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు చిన్నపాటి సాంకేతిక లోపాలను అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

## వాకాడులో ఇ - నారీ పై శిక్షణ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం మావరణంలో స్త్రీ శక్తి భవనంలో ఏపీఎం పోలమ్మ ఆధ్వర్యంలో ఇ - నారీ కార్యక్రమం పై శిక్షణ నిర్వహించారు. గురువారం బాలి రెడ్డి పాలెం, నిడిగుర్తి క్లస్టర్లో పనిచేస్తున్న సిఆర్పి లకు, వివో ఏలకు ఇ- నారిపై శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సిఆర్పిలు, వివో ఏలు గ్రూపుకు సంబంధించి సమగ్రంగా పూర్తిస్థాయిలో డేటాను చేపడతారన్నారు, గ్రూపులకు సంబంధించిన లోన్లు కానీ, ఇతరతర తీసినటువంటి బకాయిలపై పూర్తిస్థాయిలో ఎస్ ఎస్ హెచ్ జి ఇన్కమ్ ప్రొఫైల్ సర్వే ను పూర్తిస్థాయిలో సేకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమంత్ కుమార్, స్త్రీ నిధి మేనేజర్ మల్లేశ్వరయ్య, సీసీలు,సీఆర్పీలు, వివో ఏ లు, అధ్యక్షురాలు రమాదేవి. తదితరులు ఉన్నారు.

## ఉనిషిగానిపల్లిలో రైతులకు యూరియా పంపిణీ



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉనిషిగానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు యూరియా ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు సరైన సమయంలో ఎరువులు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రామమూర్తి మాట్లాడుతూ, రైతులు ఎరువులను సరైన మోతాదులో, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కో-క్లస్టర్ ఇంచార్జ్ శంకర్ చలం రైతులకు అందుబాటులో ఉన్న పథకాల గురించి వివరించారు. వైస్ ఎంపీపీ వెంకటరమణ గౌడు రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పంచాయతీ అధ్యక్షులు మానేష్ నాయుడు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేంద్ర నాయుడు, కృష్ణారెడ్డి, రామలింగం, గోపాల్ రెడ్డి, లోకేష్, కేశవులు, బీరప్ప, నవీన్, గోపి తదితరులు పాల్గొని రైతులకు యూరియా సంచులను పంపిణీ చేశారు. రైతులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రంథాలయ చైర్మన్‌గా గురువారెడ్డి బాధ్యతల స్వీకరణ



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ చైర్మన్గా రెడ్డి వారి గురువారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో మొదటగా చైర్మన్గా విచ్చేసిన రెడ్డి వారి గురువారెడ్డికి కూటమి పార్టీ నాయకులు గ్రంథాలయ ఉద్యోగులు అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులు స్వాగతం పలికారు. గ్రంథాలయ చైర్మన్గా గురువారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గ్రంథాలయ చైర్మన్ ను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి నాయకులు సురేంద్ర కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో గ్రంథాలయ అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం



**సత్యవేడు మేజర్‌న్యూస్:** నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం సత్యవేడు పంచాయతీరాజ్ ఆధునీకరణ నూతన భవనాన్ని టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే హేమలత,సురుటుపల్లి ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు,మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ నమశ్శివాయ,వరదయ్యపాలెం సింగిల్ విండో చైర్మన్ నందకిషోర్ రెడ్డి తదితరుల సమక్షంలో స్థానిక జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలానికె రాష్ట్రం అభివృద్ధి పరంగా పరుగులు తీస్తున్నట్టు గుర్తు చేశారు.ఇందులో భాగంగానే రాష్ట్రాన్ని పారిశ్రామికరణలోను, ప్రజా సంక్షేమం,అభివృద్ధి పరంగా సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు చెప్పారు. బాలమురళీకృష్ణ, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీనివాసులు నాయుడు,కృష్ణయ్య యాదవ్, నెల్సన్ మండేల పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నగదు రహిత చికిత్సా పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేయండి

**- రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలవండి**
**- భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**- సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ**
**- మోదీ సర్కార్కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చండీగఢ్, అస్సాం, పంజాబ్, ఉత్తరాఖండ్, హర్యానా, పుదుచ్చేరి ఆరు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సా పథకాన్ని" ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసి, రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని భారత ప్రభుత్వానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన ఎంపీ గురువారం ఢిల్లీ, లోక్ సభలో "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని" ఆంధ్రప్రదేశ్లో అమలు చేయాలనీ సభకు విన్నవించారు. అంతేకాకుండా ఆ పథకానికి సంబంధించిన సమాచారాన్ని కోరారు. చిత్తూరు ఎంపీ లోక్ సభ ముందుకు తెచ్చిన అంశాలను పరిశీలిస్తే గత ఐదు సంవత్సరాలలో నివేదించబడిన రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎంత, అమలు చేయబడిన రోడ్డు ప్రమాద బాధితుల కోసం నగదు రహిత చికిత్స పథకం వివరాలు, దాని కింద ప్రయోజనం పొందిన బాధితుల సంఖ్య, ప్రభుత్వం అదనపు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెప్పిన నగదు రహిత చికిత్స పథకాన్ని విస్తరించేందుకు ప్రతిపాదిస్తుందా, అయితే, అటువంటి విస్తరణకు టైమ్‌లైన్‌లతో సహా దాని వివరాలను కోరగా, సానుకూలంగా స్పందించిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ.., లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు.మోదీ ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టి,ఆరు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం".., రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలుస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తనకు అందించిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు. ప్రమాదం జరిగిన 7 రోజుల్లోనే బాధితుల వైద్యానికి 1.5 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించి బాధిత కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు. రహదారుల పై సంభవించే అన్ని రకాల మోటారు వాహనాల రోడ్డు ప్రమాదాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 6,840 మంది ప్రయోజనం పొందారని.., అటువంటి రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలియజేశారు.మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 162 కింద చట్టబద్ధమైన ఆదేశం అనుసరించి, రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం దేశంలోని ఆరు రాష్ట్రాల్లో అమలవుతోందన్నారు.ఈ చట్టబద్ధమైన పథకం ఏదైనా ఇతర కేంద్ర, రాష్ట్ర స్థాయి పథకాల కంటే ప్రాధాన్యతను కలిగి ఉంటుందనీ., ఈ పథకం రెండు ఉన్న టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్‌ల అమల్గామేషన్ ద్వారా విజయవంతంగా అమలవుతోందన్నారు. ప్రమాదాల నివేదికల కోసం పోలీసు అధికారులు ఉపయోగించే ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్, 2.0 ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, చికిత్స, క్లైమ్ సమర్పణ, చెల్లింపుల ప్రాసెసింగ్ కోసం ఆస్పత్రులు ఉపయోగించే నేషనల్ హెల్త్ అథారిటీ ఆస్పత్రులకు రీయింబర్స్‌మెంట్ మోటారు వాహన ప్రమాద నిధి ద్వారా జరుగుతోందనీ, ఇది నేరస్థుల మోటారు వాహనం బీమా చేయబడిన సందర్భాలకు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల నుండి, ఇతర-బీమా చేయని సందర్భాలకు బడ్జెట్ మద్దతు ద్వారా అందించబడుతుందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.తన అభ్యర్థనను మన్నించి, తాను కోరిన వివరాలను అందించిన భారత ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

**- ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రగతి సంస్థ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లి రోజున ప్రతి యేటా సామూహిక వివాహాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆది దంపతులకు పెళ్లి జరిపే రోజు వివాహాలు జరిగితే ఆ జంటలు కలకాలం ఆనందంగా, అన్యోన్యంగా ఉంటాయని ప్రజల విశ్వాసం. కానీ ఈ పర్వదినాన బాల్య వివాహాలు చోటు చేసుకోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. మన నమ్మకాలకు, విశ్వాసాలకు అమూల్యమైన బాల్యాన్ని బలి ఇవ్వడం బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం. మెడికల్ ఆఫీసర్ శివకుమార్ మాట్లాడుతూ బాల్య వివాహల వల్ల కలిగే ఆరోగ్య పరమైన, మానసిక సమస్యల గురించి, టీనేజి ప్రెగ్నెన్సీ గురించి, మాతా శిశు మరణాలు గురించి వివరించారు. ప్రిన్సిపాల్ మాధవి లత మాట్లాడుతూ చిన్న వయసులో ఆకర్షణలకు లోనై బాల్య వివాహాల బారిన పడకుండా పిల్లందరూ చక్కగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలపై వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి, బాల్య వివాహాలపై ఉపేక్షించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రగతి సంస్థ సిబ్బంది లక్ష్మి నారాయణ, చంద్ర శేఖర్, జయలక్ష్మి, బోస్, ప్రభాకర్ రాజేశ్వరమ్మ, సుమలత, కోటయ్య, లత, మోహన్ బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో ఒక మహిళ వ్యాపారవేత్త గా ఎదగాలి



**తిరుపతిరూరల్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను అందిపుచ్చుకొని ప్రతి కుటుంబంలో ఒక మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలని రూరల్ మండలం ఎంపీడీవో దయాసాగర్ అన్నారు. తిరుపతి గ్రామీణ మండలం పరిషత్ సమావేశ మందిరంలో గురువారం వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు ఆదాయ జీవనోపాధ్యాయులు సర్వే పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నాగేశ్వరరావు, మండల సమైక్య అధ్యక్షురాలు మోహన్ కుమారి, సంఘమిత్రాలు, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమాలు మీవి.. ఆరోపణలు మా మీద నా?

## ఇది ఎక్కడి న్యాయం మాజీ ఎమ్మెల్యే

**- టీడీపీ మండలాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్**

గంగవరం: మండలం టీడీపీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే గౌడ మీద ధజమేతారు.. గురువారం ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ మా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డిని ఏకవచనంలో మాట్లాడుతున్నావు ఆయన అనుభవం అంత లేదు మీ వయసు, ఆయన గ్రామస్థాయి నుండి ఎదిగిన నాయకుడు. గంగవరం రెవెన్యూ పరిధిలోని 346/2 ల్యాండ్ని వైసీపీ వాళ్ళు, టీడీపీ వాళ్ళు కుమ్మక్కు అయి కబ్జా చేసామని నిన్న తప్పుడు మాటలు మాట్లాడవు. అసలు కుమ్మకు రాజకీయాలు మొదలైంది వైసీపీలోనే. కుమ్మక్కు అయింది మీ వైసీపీ చోట నాయకులు తో వైసీపీ బడా నాయకులే. ఈ ల్యాండ్ ని 2023 సంవత్సరంలో మీ ప్రభుత్వంలో, మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అప్పటి కలెక్టర్ ప్రొసీడింగ్ ద్వారా సెటిల్మెంట్ చేసుకు న్నారు. అదే ల్యాండ్‌ని 2024లో నువ్వుబీఫామ్ ఇచ్చి ఎంపీటీసీగా గెలిపించుకున్న వ్యక్తి నీ హయాంలోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అప్పుడు ఏం చేస్తా ఉన్నావు. అతను ఎవడుకో అమ్ముకుంటే మేం కబ్జా చేసామని తప్పుడు ఆరోపణలు చేస్తున్నావ్. అసలు కబ్జాకి పెట్టింది పేరు న మీరే కదా. 2022లో పేదల బ్రతుకుతున్న ఇల్లును ఖాళీ చేపిచ్చి ఆ ప్లేస్లో నీ పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకున్నావు దాన్ని కబ్జాని అంటారు. అదే గంగవరం రెవెన్యూ లో 319 సర్వే నంబర్ లో రస్తా పురంబోకు జాగాని ఆక్రమించుకొని నీ అనుచరులు 11 మందికి పట్టాలు మంజూరు చేయలేదా ఇది కదయ్యా కబ్జా అంటే. చేసిన అక్రమలాన్ని మీరే చేసి ఆరోపణలను మా మీద రుద్దుతున్నారు.. తన 35 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకున్నా ఉన్న వ్యక్తి మా అమర్నాథ్ రెడ్డి కాబట్టి మాజీ ఎమ్మెల్యే తప్పులు మొత్తం మీ ఇంట్లో పెట్టుకున్నాం. నిందలు ఊర్లో వాళ్ళమీద చేస్తున్నావ్. ఇది నీ కుసంస్కారానికి నిదర్శనం.. కాబట్టి మాట్లాడే ముందు నువ్వు ఎంతో తెలుసుకొని మాట్లాడ మంచిదే అని ఆయన మాజీ శాసనసభ్యుల మీద ధ్వజమెత్తారు..ప్రెస్ మీట్ లో మండలం జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, బెజవాడ భరత్, గిరిధర్ గోపాల్, శివ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## జరిమానాలతో కాదు, అవగాహన కార్యక్రమాల ద్వారా హెల్మెట్ ధారణ ప్రాముఖ్యతను పెంచుతాం

– జిల్లా ఎస్పీ తుషార్ డూడి




చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : హెల్మెట్ ధారణ పై అవగాహన కార్యక్రమాలలో భాగంగా గురువారం చిత్తూరు పట్టణము లోని గాంధీ కూడలి వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెల్మెట్ ధారణ పై చిత్తూరు పోలీసు వారు తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరించిన పోస్టర్లను పట్టణములోని ఆటోలపై అంటించారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు భద్రతే మా ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణపై చిత్తూరు జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పట్టణ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిలో అధిక శాతం ద్విచక్ర వాహనాలు ఆటో రిక్షాలే కారణమవుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, రెండు చక్రాల వాహనదారులు ఆటో డ్రైవర్ల కు ప్రత్యేకంగా అవగాహన నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హెల్మెట్ ధారణపై కేవలం చట్టపరమైన అమలుకే పరిమితం కాకుండా, ప్రజల్లో స్వచ్ఛంద మార్పు తీసుకురావడమే పోలీసుల లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. జరిమానాల ద్వారా కాకుండా, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలు హెల్మెట్ ప్రాముఖ్యతను అర్థం చేసుకుని స్వయంగా పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమాలను ఆటో యూనియన్లు, వివిధ స్టేక్ హోల్డర్లు ముఖ్యంగా మీడియా సహకారంతో విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పట్టణమంతా తిరిగే ఆటో రిక్షాలపై అవగాహన పోస్టర్లు, సందేశాలు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు భద్రతపై సమాచారం నిరంతరం ప్రజలకు చేరేలా చేస్తామని అన్నారు. ఆటో డ్రైవర్లు కూడా ప్రయాణికులకు రోడ్డు భద్రత నియమాలపై సూచనలు చేయాలని కోరారు. మీడియా పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, పత్రికలు, టెలివిజన్, డిజిటల్ సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రత, హెల్మెట్ ధారణపై సందేశాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా సహకారం అత్యంత కీలకమని ఎస్పీ అన్నారు. పోలీస్ శాఖతో పాటు మీడియా కలిసి పనిచేస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యానికి చేరుకునేలా చిత్తూరు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తారని స్పష్టం చేశారు.

## రెవెన్యూ క్లినిక్ కు 35 అర్జీలు

పెళ్లకూరు మేజర్ న్యూస్ : గురువారం నాయుడుపేట మండలంలో జరిగిన రెవిన్యూ క్లినిక్ కు పెళ్లకూరు మండలం నుండి 35 అర్జీలు అందాయని మండల తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా భూ సమస్యలకు సంబందించిన వివిధ రకాల అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. రెవిన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను త్వరగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామన్నారు.

## నేడు చంద్రగిరి, అలిపిరి, తిరుమలలో విద్యుత్ అంతరాయం

–సహకరించాలని ప్రజలకు ఇఇ విజ్ఞప్తి

తిరుపతి సిటీ,మేజర్ న్యూస్: రేణిగుంట సమీపంలోని తూకివాకం వద్ద 132/33 కె.వి సబ్‌స్టేషన్ ఎల్ఐఎల్ఓ పాయింట్ నుండి 132కెవి రేణిగుంట డిసి లైన్ అలాగే రాచగున్నెరి-చంద్రగిరి లైన్ల వరకు ఉన్నటువంటి ఏఏఏసి పాంథర్ కండక్టర్ను ఏసీఎస్ఎస్ పాంథర్ కండక్టర్తో భర్తీ చేసే పనులు జరుగుతున్నాయని ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కె. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పాత ఎఎఎసి పాంథర్ కండక్టర్ను తొలగించి, ఏసిఎస్ఎస్ పాంథర్ కండక్టర్తో రి స్ట్రింగింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. కావున శుక్ర శనివారాలలో (13, 14 తేదీలలో) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని, కావున అలిపిరి, చంద్రగిరి, తిరుమల ప్రజలు సహకరించాలిసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన



– ముగిసిన చిరుధాన్యాల తయారీ అమ్మకాలపై శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నైపుణ్యాలను వినియోగించుకుని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని ఆర్థిక స్వావలంబనతో ముందుకు సాగాలని జిల్లా మేనేజర్ డా. ఫర్జానా తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీ అధ్యయన కేంద్రం, హోమ్ సైన్స్ విభాగం, నందమూరి తారకరామారావు నైపుణ్యాభివృద్ధి మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో స్నాక్స్ తయారీ అమ్మకాలపై మహిళలకు 15 రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. మహిళా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్టు అసోసియేట్ డాక్టర్ కోన ప్రభ మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్య భద్రతతో పాటు చిరుధాన్యాల ఉత్పత్తుల అమ్మకం ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. పోషక విలువలు ఆరోగ్య ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో సుమారు 20 రకాల స్నాక్స్ తయారీ విధానాలపై శిక్షణ అందించారు. అనంతరం శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. మహిళా ప్రాంగణ సిబ్బంది, మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసిస్టెంట్ డా. ఇంద్రాణి మహిళలు పాల్గొన్నారు.

## చట్టాల స్పష్టతతోనే కార్మిక హక్కులకు భద్రత - ఎంపీ గురుమూర్తి

– విశాఖ స్టీల్ ప్లాంట్ అనుభవమే చట్టాల స్పష్టత అవసరాన్ని చూపుతోంది



తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్: పారిశ్రామిక సంబంధాల కోడ్ (సవరణ) బిల్లు 2026పై లోక్‌సభలో జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ బిల్లు పరిమాణంలో చిన్నదైనా ప్రభావంలో పెద్దదని ఆయన పేర్కొన్నారు. ఇది చట్టపరమైన స్పష్టతను తీసుకువచ్చినా కొన్ని లోపాలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. సెక్షన్ 104 ద్వారా పాత మూడు కార్మిక చట్టాలు పూర్తిగా రద్దయ్యాయని ఈ సవరణ స్పష్టతనివ్వడం వల్ల అనవసర న్యాయ వివాదాలు, చట్టపరమైన అయోమయాలు తగ్గుతాయని తెలి పారు. అయితే ఈ సవరణ బిల్లు సాంకేతిక అంశాలకే పరిమితమై కాంట్రాక్ట్ కార్మికుల దుర్వినియోగం, వేతనాల ఆలస్యం, భద్రతా లోపాలు, అనౌపచారిక ఉపాధి వంటి సమస్యలను పరిష్కరించలేదని ఎంపీ గురుమూర్తి విమర్శించారు. శ్రమాధారిత రంగాల్లో పనిచేస్తున్న అస్థిర ఉద్యోగుల కోసం అదనపు రక్షణలు ఇందులో లేవని తెలిపారు. జాతీయ స్థాయిలో ఒకే కోడ్ అవసరమే అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో భూసేకరణ, పునర వాసం, ఎస్ఈజెడ్‌ల ఉపాధి వంటి అంశాలకు రాష్ట్ర స్థాయి బలమైన చర్చా వ్యవస్థలు అవసరమని అన్నారు. కార్మికులకు చట్టాలపై అవగాహన పెంచేందుకు సరళమైన సమాచార ప్రచారం, న్యాయ సహాయం ఉండాలని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల నాలుగు నుంచి నాలుగున్నర వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఒక్కసారిగా తొలగించిన సంఘటన గురించి ఎంపీ గురుమూర్తి ఈ సందర్భంగా ప్రస్తావించారు. చట్టాలపై స్పష్టత లేకపోతే కార్మికులు, యాజమాన్యాల మధ్య గందరగోళం పెరుగుతుందని అన్నారు. స్పష్టమైన, ఏకీకృత పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలుతో సంస్కరణలు కార్మికుల జీవనాధారాలకు భంగం కలగకుండా సమతుల్యత సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## నాణ్యమైన మామిడి ఉత్పత్తులు పండించండి




తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: శాస్త్రవేత్తలు సూచించే విధంగా ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ చర్యలు చేపట్టి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు నాణ్యమైన మామిడి ఉత్పత్తులు సాధించాలని రాస్ ప్రధాన కార్యదర్శి డా. యస్.వెంకటరత్నం పిలుపునిచ్చారు. రాష్ట్రీయ సేవా సమితి, కోకోకోలా ఫౌండేషన్ న్యూ ఢిల్లీ వారి సంయుక్తంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 20 మండలాలలో మామిడి పంటలో ఎక్కువగా సాగు చేసే 'తోతాపురి' రకంలో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు 'మ్యాంగో ఉన్నతి' ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గురువారం రాస్ ప్రధాన కార్యాలయంలో రైతు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం 100 మంది రైతులకు మల్టీ–కె, జీవన ఎరువులు, జీవ సంబంధిత పురుగుమందులు, కానుగ నూనె, మ్యాంగో స్పెషల్ సూక్ష్మ పోషక మిశ్రమాన్ని రాస్ ప్రధాన కార్యదర్శి డా. యస్.వెంకటరత్నం చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడడం ద్వారా ఆశించిన దిగుబడులు రాకపోగా నాణ్యత తగ్గి బహిరంగ మార్కెట్ లో గిట్టుబాటు ధరలు దక్కడం లేదని తెలిపారు. జీవన ఎరువులు జీవ సంబంధిత పురుగుమందులు వాడడం ద్వారా రసాయనాల వినియోగాన్ని తగ్గించవచ్చని రైతులకు తెలియజేశారు. రాస్ – కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా.శ్రీనివాసులు మాట్లాడుతూ రాస్ ద్వారా కేవీకే వారు చేపడుతున్న 'మ్యాంగో ఉన్నతి' ప్రాజెక్ట్ గురించి వివరించి, నాణ్యమైన మామిడి ఉత్పత్తుల కొరకు రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతుల పాటించాలని కోరుతూ వాటి గురించి తెలియజేశారు. ఇతర కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, అనిల్ కుమార్ మాట్లాడుతూ మామిడిలో పూత ఒకేసారి రావడానికి మల్టీ–కె 10గ్రాములు, క్లోరిపైరిఫాస్ 50 ఇసి 1 మి.లీ, వేపనూనె 3మి.లీ, సాఫ్ 2గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా మామిడి పచ్చి పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగుల నివారణకు బుప్రోఫెజిన్ 1.5 మి.లీ, హెక్సాకొనజోల్ 2మిలీ, సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు నివారణకు అసిఫేట్ం బుప్రోఫెజిన్ 1.5గ్రాములు o థయోసల్ఫేట్ మిథైల్ 1గ్రాం సూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, అనిల్ కుమార్, రాస్ ప్రాజెక్టు సిబ్బంది సాయి చంద్ర బాబు, నీరజ్, రొంపిచెర్ల, పులిచెర్ల, పెనుమూరు, ఎర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు, వెదురుకుప్పం, పుత్తూరు మండలానికి చెందిన సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లపై డిపిటిఓ ఆకస్మిక తనిఖీ

– కుప్పం డిపోలో సౌకర్యాలపై ఆదేశాలు

కుప్పం, మేజర్ న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా చిత్తూరు డిపిటిఓ గురువారం నాడు కుప్పం ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కుప్పం బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. బస్ స్టేషన్‌లోని మరుగుదొడ్లను స్వయంగా తనిఖీ చేసిన డిపిటిఓ, ప్రతిరోజూ శుభ్రత పాటించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు త్రాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అదేవిధంగా బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రతిరోజూ క్లీనింగ్, స్వీపింగ్ పనులు నిరంతరంగా జరిగేలా పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. తదుపరి కుప్పం గ్యారేజీని సందర్శించిన డిపిటిఓ, బస్సుల బ్రేక్‌డౌన్‌లు తగ్గించేందుకు మెయింటెనెన్స్ పనులను కచ్చితంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. బస్సుల ఫెయిల్యూర్లపై సిబ్బందితో చర్చించి, సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మెయింటెనెన్స్ పూర్తి చేసిన ఒక బస్సును సిబ్బందితో కలిసి రోడ్డు పరీక్ష నిర్వహించి, పనితీరును సమీక్షించారు. అలాగే శివరాత్రి పర్వదినాన మల్లప్పకొండలో నిర్వహించనున్న జాతర దృష్ట్యా, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ కుప్పం డిపో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.





## ఘనంగా తిరుమల ప్రీమియర్ లీగ్ ప్రారంభం

టోర్నమెంట్ ను ప్రారంభించిన టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : తిరుమలలోని మూడు తరాల వారిని కలుపుతూ వారి తీపి జ్ఞాపకాలను పంచుకోవాలని సంకల్పంతో తిరుమలకు చెందిన స్థానికులు టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు శ్రీకారం చుట్టారు. మూడు తరాలకు చెందిన తిరుమల స్థానికులను తుమ్మలగుంట లోని మైదానంలో ఒకటి చేసి పండుగ వాతావరణం లో టోర్నమెంటును నిర్వహించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని గురువారం టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై 14 టీములు టిపిఎల్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. విజ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ఎప్పుడు భక్తులతో మమేకమయ్యే స్థానికులు ఆటవిడుపుగా ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమం చేపడుతున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్థానికులతో పాటు కొంత సమయం ఆయన క్రికెట్ ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు. మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో స్థానికులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీధర్ వర్మ, రాజు యాదవ్, ఆర్ వి గిరి, బద్దల సురేష్, త్యాగరాజులు, కే.ఎం.చంద్ర, కొయ్యల శ్రీనివాస్, ఎం.వేలాయుధం, ఆవుల బాలసుబ్రమణ్యం, ఇతర తిరుమల స్థానికులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర గురువారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి వైభవంగా ప్రారంభమైంది. శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గరుడసేవను పురస్కరించు కుని ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ పాల్గొన్నారు. అదనపు ఈఓ శ్రీ సిహెచ్ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ టీటీడీ స్థానిక ఆలయాల్లో బ్రహ్మో త్సవాలు జరుగుతున్న క్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం నుంచి గరుడసేవ నాడు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్ర మైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఊరేగింపుగా తీసుకెళు తున్నట్టు తెలిపారు. కళ్యాణ వేంకటే శ్వరస్వామి వాహనసేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. టిటిడి నుండి దాదాపు రూ.6.40 కోట్లు విలువగల 4 కేజీల డైమండ్‌మోపుగల 6పేటల బంగారు యజ్ఞో పవీతం స్వామివారికి అందించినట్లు తెలిపారు. ముందుగా శ్రీవారి లక్ష్మీకాసులహారం తిరుమల ఆలయ పెష్కార్ రామకృష్ణ తిరుమల శ్రీవారి ఆలయంనుంచి తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనానికి తీసుకొచ్చారు. ఈ లక్ష్మీహారం శోభాయాత్ర తిరుపతి లోని టీటీడీ పరిపాలనా భవనం నుండి ప్రారంభమై కోదండరామస్వామి, రామచంద్ర పుష్కరిణి మీదుగా మహతిఆడిటోరియం మీదుగా శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భజనలు, కోలాటాలతో కోలాహలంగా యాత్రసాగింది. భక్తులు అడుగ డుగునా నీరాజనాలు పలికారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, పనబాకలక్ష్మీ, ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు, ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీఈఓ వరలక్ష్మీ, విజిఓలు రామ్ కుమార్, గిరిధర్, ఇతర అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## భూత వాహనాలుపై దర్శనమిచ్చిన భోళా శంకరుడు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** సర్వభూత గణాలకు అధిపతి అయిన సర్వేశ్వరుడు భూతవాహనంపై అధిష్టించి భక్తులను కటాక్షించారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రెండవ తిరునాళ్లను వేడుకగా నిర్వహించారు.ఉదయం స్వామి అమ్మవార్లను సూర్యప్రభ, చప్పర వాహనాలపై అధిష్టింప చేసి నాలుగు మాడ వీధుల్లో విహారింప చేశారు. రాత్రి భూతవాహనంపై పరమేశ్వరుడు సర్వలంకార భూషితుడై భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు శుక వాహనం పై దర్శనమిచ్చారు. పంచా మూర్తులు వెంటరగా భక్త జనులు శివనామ స్మరణాలు, మంగళ వాయిద్యాలు నడుమ భూతవాహనంపై స్వామి విహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి, సభ్యులు, ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి తిరునిన్రావుర్ గొడుగులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటే శ్వరస్వామి వారికి గురువారం 6 గొడుగులు కానుకగా అందాయి. తిరునిన్రావుర్‌కు చెందిన శ్రీ భాష్యకార కైంకర్య ట్రస్టు వ్యవస్థాపక ట్రస్టీ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ గొడుగులను తీసుకొచ్చారు. ఆలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో ఈ గొడుగులను టీటీడీ అదనపుఈఓ సిహెచ్ వెంకయ్యచౌదరి, బోర్డుసభ్యులు భానుప్రకాష రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీకి అందించారు.



## గరుడ వాహనంపై కొలువైన కళ్యాణ వెంకన్న

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం**

**గోవింద నామ స్మరణలతో మారు మ్రోగిన శ్రీనివాస మంగాపురం**

**గరుడ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**



**చంద్రగిరి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా తగ్గుతున్నాయి. అందులో భాగంగా గురు వారం రాత్రి కళ్యాణవెంకటేశ్వరస్వామి గరుడ వాహ నం వైభవంగా జరిగింది. కళ్యాణ వెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై కొలువై భక్తులకు దర్శనం కల్పిం చారు. శ్రీనివాస మంగాపురంల వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం రాత్రి కళ్యాణ వెంకటేశ్వరస్వామి గరుడసేవ వైభవం గా జరిగింది. లక్ష్మి కాసుల హారాన్ని ధరించిన కళ్యాణ వెంకటేశ్వరస్వామి గరుడవాహనంపైకొలువై శ్రీనివాస మంగాపురం పురవీధుల్లో భక్తులకు దక్షిణ భాగం కల్పించారు. మంగళవాయిద్యాలు మేళతాళాలు కోలా టాలు చెక్కభజనలు వివిధ సంకీర్తన విన్యాసాలతో కల్యాణే వెంకటేశ్వరస్వామి గరుడ వాహనంపై కొలువై భక్తులకు అభయమించారు. శ్రీనివాస మంగాపురం పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించాడు . భక్తులు కర్పూర నిరాజనం సమర్పించి కల్యాణ వెంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకున్నా రు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, చంద్రగిరి శాసనసభ్యులు నాని దంపతులు, భక్తులు టీటీడీ అధికారులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## వైభవంగా ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం రాత్రి 7 గంటలకు జరుగనున్న శ్రీవారిగరుడసేవలో అలంకరించేం దుకు ఉదయం గోవిందరాజస్వామిఆలయం నుండి ఆండాళ్ అమ్మవారి మాలలను ఊరేగింపుగా తీసుకెళ్లారు.గోదా కల్యాణయాత్ర పేరిట నిర్వహించే ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యాత్ర గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 7గంటలకు ప్రారంభమైంది. ఆలయం నుండి ఎస్వీ గోసంరక్షణశాల, తాటితోపు, పెరుమాళ్లపల్లి మీదుగా అంబారీపై మాలల ఊరేగింపు శ్రీనివాసమంగాపు రానికి చేరుకుంది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలా టాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా అంబారీపై మాలలు ఆలయానికి చేరుకున్నది. అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా ఆండాళ్‌అమ్మవారి మాలలను కల్యాణ వేంకటే శ్వరస్వామివారి మూల విరాట్‌కు అలంకరించా రు. అనంతరం రాత్రి జరిగే శ్రీవారి గరుడ సేవలో ఈ మాలలను స్వామివారికి అలంక రించనున్నారు. ఈ కార్య క్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, స్థానిక ఆలయాల డెప్యూటీ ఈఓలు వరలక్ష్మీ, శాంతి, ఏఈఓ గోపినాథ్, ఇతర ఉన్నతాధికారులు, ఆధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







**నేడు స్వర్ణ రథోత్సవం...** కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన శుక్రవారం స్వర్ణ రథోత్సవం వైభవంగా జరుగనుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు శ్రీదేవిభూదేవి సమేత శ్రీనివాసుడు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమి స్తారు. రాత్రి 8 నుండి 9 గంటల వరకు గజవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116




# రూ.35.5 కోట్ల బకాయిలు ఇప్పించండి

–ప్రభుత్వానికి నేతాజీ చెరుకు రైతు సంఘం విజ్ఞప్తి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, నింద్ర మండలంలోని నేటమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి చెరకు రైతులకు రావాల్సిన బకాయిలు 35.5 కోట్ల రూపాయలను ఇప్పించవలసిందిగా నేతాజీ చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు బి.నారాయణస్వామి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019–20 సంవత్సరంలో క్రషింగ్ సీజనకు రైతులకు చెల్లించాల్సిన 35.5 కోట్ల రూపాయలను చెల్లించకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం కాలయాపన చేస్తోందని వాపోయారు.గత వైసిపి ప్రభుత్వంలో పలుమార్లు నగిరి ఎమ్మెల్యే,మంత్రి ఆర్కే రోజా ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. అయినా ఫలితం కనబడలేదన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో పలు దఫాలుగా నేతాజీ చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ఫలితం శూన్యం అన్నారు.రైతు బకాయిలు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ఆర్ యాక్ట్ అమలు చేసి ఫ్యాక్టరీ ఆస్తులను వేలం వేసేందుకు ప్రకటనలు ఇవ్వడం జరిగిందన్నారు.ఫ్యాక్టరీ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఇప్పటికీ ఒక్కరు ముందుకు రావడం లేదన్నారు.2024 ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు నగిరిలో జరిగిన సభలో చెరుకు రైతులను ఆదుకుంటామని మాటిచ్చారని, అదేవిధంగా ఆయన కుమారుడు లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా అదే నేటమ్స్ షుగర్ ఫ్యాక్టరీ ముందు వెళ్లే సమయంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.తాము అధికారంలోకి రాగానే బకాయిలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.అయితే ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు అవుతున్నా.. ఇప్పటికీ తమ సమస్య అలాగే ఉందన్నారు.కలెక్టర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నందు పలుమార్లు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు.సమస్య పత్రాలలో పరిష్కారం అయినట్టు అధికారులు చూపిస్తున్నారు కానీ..వాస్తవంలో కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి అప్పులపాలై వడ్డీలు కూడా కట్టుకోలేని స్థితిలో నరకయాతన అనుభవిస్తున్న చెరుకు రైతులకు రావాల్సిన 35.5 కోట్ల రూపాయల బకాయిలను ఇప్పించి ఆ కుటుంబాలను నిలబెట్టాలని చేతులెత్తి వేడుకున్నారు.సమావేశంలో రైతు సంఘం కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, పట్టాభి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి సివిల్ సప్లై హమాలీలు సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జాతీయ సమ్మెలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో హమాలీలు తమ హక్కుల కోసం నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ కార్యదర్శి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలకు తమ పనికి తగినట్లుగా వేతనాలను పెంచాలని ప్రతి నెలలో మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని క్వింటాలకు కూలి రేట్లు పెంచాలని తదితర సమస్యలను ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కారం చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొద్ద గోపి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కత్తి రవి, ప్రజానాట్య మండలి నాయకులు గురవయ్య, ఆటో యూనియన్ నాయకులు తమీం హమాలి యూనియన్ నాయకులు గిరి, దయాకర్ నాయుడు బాబు రాజు, రుక్కు కృష్ణయ్య, సాంబశివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కేఈసీలో ఘనంగా ఐఈఈఈ శాఖా, నాలుగు అధ్యాయాల ప్రారంభం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరిశ్రమల అవసరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ అవకాశాలు, నూతన టెక్నాలజీల పై విశేష అవగాహన కల్పించబడింది.ఈ క్రమంలో కళాశాల వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, ఐఈఈఈ యొక్క ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, మాట్లాడుతూ పిల్లలు మార్కుల కోసం తపనే కాకుండా కో కరికులార్ అంశాల్లో చురుగ్గా పాల్గొని తమ కొత్త పరిశోధనలు చేయాలయని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. వి. జయప్రకాశన్, ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్, డా. చెన్నం హరనాథ రెడ్డి , ఐఈఈఈ అనంతపురం సబ్ సెక్షన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి డా.హరినాథ్ రెడ్డి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు, ఐఈఈఈ సొసైటీ/అధ్యాయాల ప్రస్తుత కాలంలో ఎంత అవసరమో తెలిపారు. కార్యక్రమంలో డా.జి ఎన్ కోదండరామయ్య ఆర్ డి డైరెక్టర్ ఈ.సీ.ఈ విభాగాధిపతి, ఐఈఈఈ కోఆర్డినేటర్లు డా. రాసదొరై, డా. అజయ్ కుమార్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కదం తొక్కిన కార్మికులు-లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను అణగతొక్కే విధానాలు విడనాడాలని కార్మిక లోకం కదం తొక్కింది. గురువారం ఉదయం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గూడూరులో వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లేబర్ కోడ్ లను అమలుకు నోటిఫికేషన్లు జారీ చేసిందన్నారు. 2026 ఏప్రిల్ నుండి అమలుకు సిద్ధమవుతున్నాయని తెలిపారు. కోడ్ లు అమలుకు వస్తే కార్మికులకు ప్రమాదంగా మారుతాయని వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత చట్టాలను కొనసాగించాలని, సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ కార్యదర్శి జి శశికుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీములకు సరిపడా బడ్జెట్ లో కేటాయించలేదని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు,చనిపోతే కారుణ్య నియామకాలు, ఆరోగ్య భీమా, సమాన పనికి సమాన వేతనం మన రాష్ట్రంలో జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సార్వత్రిక సమ్మెలో గూడూరు డివిజన్ పరిధిలోని కోట, చిల్లకూరు, గూడూరు పట్టణం, గూడూరు రూరల్ చెన్నూరు, రెట్టపల్లి, కార్మిక సంఘాలు, ఆశ, అంగన్వాడి, మున్సిపల్, మిడ్ డే మిల్స్, ఆటో, ముఠా వర్కర్స్, ప్రజా సంఘాలు, కేంద్ర కేంద్ర కార్మిక సంఘ నాయకులు సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ల నాయకులు, కార్మికులతో సిఐటియు కార్యాలయం నుండి ప్రదర్శన ర్యాలీగా ,"వెయ్యి మంది"కి పైగా సి.ఐ.టి.యు,ఏ.ఐ.టీ.యు.సి. వివిధ సంఘాలు బాధ్యులు తమ బ్యానర్లు చేత పట్టుకొని, కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, కొత్త ఉపాధి చట్టం జి. రాం.జీ.రద్దు చేయాలి, పాత చట్టాన్ని కొనసాగించాలి, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి, అంటూ కార్మికులు ముక్త కంఠంతో నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి వాటర్ ట్యాంక్, వివేకానంద రోడ్డు, మీదుగా ముత్యాల పేట, టవర్ క్లాక్ సెంటర్లో "మానవహారం" చేపట్టడం జరిగింది. అనంతరం ర్యాలీ ప్రదర్శనగా రైతు బజారు మీదగా రాజా వీధి, గాంధీ బొమ్మ, సంఘం థియేటర్, హాస్పిటల్ రోడ్, మీదుగా టవర్ క్లాక్ సెంటర్ కు చేరుకొనిడంతో గూడూరు పట్టణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణయ్య, పామంజి మణి, మున్సిపల్ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సునీల్ సంఘం నాయకులు ధారా కోటేశ్వరరావు, పుట్టా శంకరయ్య, ఎస్‌డి రఫీ గండికోట, ఎస్.కె జిలాని, మధు, ఆర్ శ్రీనివాసులు, గుర్రం రమణయ్య, వీఆర్‌పి సంఘ నాయకులు, ఏ.ఐ.టి.యు.సి. కార్యదర్శి నారాయణ, గోపి, రాఘవులు, యాకోబు, సి.పి.ఎం పట్టణ ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, సి.పి.ఐ నాయకులు సునీల్, జమాల్, గోపాలయ్య, మీరా, కె.వి.పి.ఎస్ నాయకులు ఎంబేటి చంద్రయ్య, సిఐటియు అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ ఇంద్రావతి, బివిఎస్ ప్రభావతి, ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు కె.ఉష, కె జానకి గూడూరు అధ్యక్ష,కార్యదర్శులు పి చెంగాలమ్మ, లక్ష్మి, ఏపీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు డి శ్రీధర్, పి రమణయ్య, ఏపియస్ఎజిఓ నాయకులు ఎస్‌వి శ్రావణ్ కుమార్, ఓ తనూజ్ కుమార్, ఏ.పీ.టీ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి ఐ.ఫ్.టి.యు.జిల్లా నాయకులు ఎం.సునీల్, ఎల్.ఐ.సి.ఎం శివకుమార్, ఎస్.కె.భాష, ఎస్.కె. యాకూబ్, సిఐటియు గూడూరు ఆటో కార్మిక సంఘం నాయకులు వి భాస్కర్ రెడ్డి, వి కోటయ్య, బి రమేష్, ఎస్‌కె మహబూబ్ బాషా, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల పరిరక్షణకై దేశవ్యాప్త సమ్మెలో సీఐటీయూ నగరి శాఖ మానవహారం

**నగరి, మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల పరిరక్షణకై ఈరోజు దేశవ్యాప్త సమ్మెకు వామపక్ష కార్మిక సంఘాల పిలుపు మేరకు నగరి సిఐటియు శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మరమక కార్మికుల సంక్షేమ సంఘం, కెవిపిఎస్ మరియు ప్రజా సంఘాలు కలిసి స్థానిక కొత్తపేట తమిళ ఉన్నత పాఠశాల నుంచి నగరి టవర్ క్లాక్ వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు, ర్యాలీలో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు., అనంతరం టవర్ క్లాక్ వద్ద మానవహారం చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పెరుమాళ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే కుట్రలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికుల త్యాగాల ఫలితాల ఆచరణలో ఉన్నటువంటి 29 చట్టాలను తీసేసి పెట్టుబడిదారులకు లాభం చేకూర్చేటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీరని నష్టం వాటిల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మణికంఠను మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కులకు ప్రమాదం వాటి విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి బిల్లు కూడా రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం వత్తాసు పలకడం బాధాకరమని ఇకనైనా ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యను అర్థం చేసుకొని వారికి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగరి మండల కార్యదర్శి, శాఖ సభ్యులు జగదీష్ షణ్ముగం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మునిరత్నం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ జాతీయ కార్యదర్శి.గోవిందస్వామి, కేవీపీఎస్ జిల్లాకమిటీ సభ్యులు మైలు స్వామి, తంగరాజు, డీవైఎఫ్ సభ్యులు.సందీప్,చిన్నరాజ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు తక్షణం రద్దు చేయాలి

– ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతదేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలని ఏఐటియుసి, సిఐటి యు, ఐఎఫ్టియు నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 కార్మిక, రైతు సంఘాల పిలుపుతో గురువారం శ్రీకాళహస్తిలో కార్మికులు ఎర్ర జెండాలు చేత పట్టుకొని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కదం తొక్కారు. పట్టణంలోని పిఆర్ గెస్ట్ హౌస్ నుండి బేరి వారి మండపం మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకుడు మురళి, సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, ఐఎఫ్టియు నాయకురాలు జి. భారతి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశంలోని ఉద్యోగ కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులు దోచుకోవడానికి వీలుగా చట్టాలను మార్చి లేబర్ కోడ్లను తీసుకువస్తోందని విమర్శించారు. 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసిందని ఇప్పుడు ఈ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఎన్ని పోరాటాలకైనా తాము సిద్ధమని ప్రకటించారు. కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కులను, కనీస వేతనాలు డిమాండ్ చేసే పరిస్థితిని అలాగే స్వాతంత్రానికి ముందు సాధించుకున్న చట్టాలను సైతం ఈ లేబర్ కోడ్ల వల్ల కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతారని, కార్పొరేట్ శక్తుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక కోడ్లకు అనుకూలంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. తక్షణం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, నాయకులు కత్తి రవి, సిఐటియూ జిల్లా కార్య దర్శి పెనగడం గురవయ్య, నాయకులు గంధం మణి ,కుమార్, వేణు , కరీముల్లా వెంకటేష్, ఐఎఫ్టియు ఏరియా నాయకులు జాకీర్, శోభ, రాజ్యం, కల్పన, జహీరా, స్వర్ణ, రవణమ్మ, పద్మవసంత పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలి

**ఆధునిక సాంకేతికతోనే రైతు అభివృద్ధి సాధ్యం**

**రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు**

**సహజ వ్యవసాయం పద్ధతులను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ప్రకతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలని, సమిష్టి వ్యవసాయం ద్వారా లాభసాటిగా రైతులు మారవచ్చునని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. గురువారం ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎస్వీ అగ్రికల్చర్ కళాశాలలో నిర్వహించిన కిసాన్ మేళా- సమగ్ర వ్యవసాయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విసి డాక్టర్ శారద జయలక్ష్మీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.





అనంతరం వారు వ్యవసాయ, అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు.వారు మాట్లాడుతూ కిసాన్ మేళా -సమగ్ర వ్యవసాయం కార్యక్రమంలో రైతులు విత్తనం వేయడం నుండి కోత దాకా సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పిఓలు), రైతు సంఘాలు ద్వారా సమిష్టిగా వ్యవసాయం చేస్తే ఆదాయం పెరగడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. 10-15 మంది రైతులు కలసి సాగు, కొనుగోలు, మార్కెటింగ్ నిర్వహిస్తే లాభదాయకత పెరుగుతుందని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంవత్సరానికి సుమారు రూ.20వేలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. అలాగే మైక్రో ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ యాంత్రీకరణ సాధనాలు, రుణ సౌకర్యాలు తదితర మద్దతు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. రైతులు ఇతరులు ఏమి పండిస్తున్నారో అనుసరించడం కాకుండా వ్యవసాయ అధికారులను, శాస్త్రవేత్తలను సంప్రదించి శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని, గతంలో అనుభవించిన పంట నష్టాల ఉదాహరణలను ప్రస్తావిస్తూ, సరైన సలహాలు తీసుకోకపోతే ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రభుత్వం, అధికారులు గ్రామాలకే చేరుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు పంటల వైవిధ్యీకరణ వైపు దష్టి సారించి, సహజ వ్యవసాయం పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల ఖర్చులు పెరగడం, భూసారం తగ్గిపోవడం, దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని పేర్కొంటూ యూరియా వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు





చేసిన స్టాళ్ల ద్వారా శాస్త్రవేత్తలు, సిబ్బంది రైతులకు ఆధునిక సాంకేతికతలు, కొత్త పంట రకాలపై వివరాలు అందించారు. ప్రైవేట్ సంస్థలు, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సి.రమణ, డాక్టర్ గిరిజారాణి, డాక్టర్ కే.జా జాన్, డాక్టర్ విజయ శంకర్ బాబు, యూనివర్సిటీ హెడ్ డాక్టర్ మురళీకష్ణ, మంజుల, కషి విజ్ఞాన కేంద్రం లలిత శివజ్యోతి, నెల్లూరు కషి విజ్ఞాన కేంద్ర డాక్టర్. కదిరి మోహన్ పాల్గొని రైతులుకు సాంకేతిక సలహాలు సూచనలు ఇచ్చారు. వ్యవసాయ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు ఎస్. ప్రసాదరావు, ఐ.మురళి, కృష్ణ నాయక్, శివకుమారి, రవిచంద్ర బాబు పాల్గొని వివిధ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం కెవికె, ఏరువాక కేంద్రాల అధిపతులు, డా. యమ్, రెడ్డి శేఖర్, డాక్టర్ బి గోవిందరాజులు, పీ.రామ్మోహన్ రెడ్డి బి.స్వాతి, డాక్టర్ వి సుమతి శాస్త్రవేత్తల పాల్గొన్నారు.

## కనీస వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కోసం గర్జించిన కార్మిక సంఘాలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతి రేక విధానాలకు వ్యతిరేకంగా గురువారం సిఐటియూ, ఏఐటియూసి, సిపిఐ, సిపియం, ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం గర్జించిన కార్మిక సంఘాలు, ఇందులో భాగంగా పట్టణ ప్రాంతంలోని హోలీక్రాస్ సర్కిల్ నుంచి బజారు వీధులలో నుండి ఆర్టీసిబస్టాండ్ వరకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విదానాలపై గర్జిస్తూ భారీ ర్యాలీ, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదానాలకు గట్టిగా పోరాటం చేస్తూ లేబర్ కోడ్ రద్దు, కనీస వేతనాలు పెంపు అదే విధంగా అంగన్ వాడి, ఆశావర్కర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలన్న ప్రధాన డిమెండ్లతో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా అన్ని సంఘాల నాయకులు ఒకే నినాదంతో పోరాటం చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించి కొన్ని సంవత్సరాలు గా చాలి చాలని జీతాలతో జీవనం సాగిస్తున్న అంగన్ వాడి కార్యకర్తలకు ఆయాలకు, ఆశా వర్కర్లకు పార్లమెంట్లో జరిగే సమావేశాల్లో జీతాలను పెంచి వారి కుటుంబాలకు వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం సిపిఐ, సిఐటియూ, ఇతర సంఘాల 'నాయకులు అల్లెయ్య, పద్మనాభం, నాగేంద్ర, హైమావతి, లక్షమయ్య పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సిపిఐ నారాయణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సిపిఐ నారాయణ గురువారం ఉదయం దర్శించుకున్నారు. సిపిఐ నారాయణ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వీరికి ఆలయంలో రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించగా టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం నారాయణ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తిరుపతి లడ్డు వివాదంపై రాజకీయ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి. కల్తీ జరిగిన మాట వాస్తవమే ఆ దోషులని కచ్చితంగా శిక్షించాల్సిందే. తప్పు చేసిన అధికారులను, పాత ఈఓను వదిలేయకూడదు. రాజకీయ లబ్ధి కోసమే అధికార, ప్రతిపక్ష పార్టీలు లడ్డుపై రాద్ధాంతం చేస్తున్నాయి.దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సరికాదు.మీ రాజకీయాల కోసం కోట్లాది మంది భక్తులను మనోవేదనకు గురి చేయొద్దు. సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.. ఈ సమయంలో రాజకీయ నేతలు లడ్డుపై మాట్లాడటం ఆపేయాలి. మీ మీ రాజకీయాల కోసం కావాలంటే కొట్టుకోండి.. కానీ దేవుడిని మాత్రం లాగొద్దు. లడ్డు వివాదంపై అనవసర చర్చలు ఆపి, భక్తుల మనోభావాలను కాపాడండి అని తెలిపారు.



## మహిళా ఉపాధ్యాయురాలిపై కత్తితో దాడి

**కోట, మేజర్‌న్యూస్:** బాలాయపల్లి మండలం గొట్టికాడు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయిని హరిత పై విధి నిర్వహణకు వెళ్తుండగా జరిగిన నగల కోసం జరిగిన దాడి అత్యంత అమానుషం.అని కోట మండలం పిఆర్టియు యూనియన్ తీవ్రంగా ఖండించింది .?గూడూరు నుండి పాఠశాలకు టాటా మ్యాజిక్ వాహనంలో వెళ్తుండగా, మార్గమధ్యలో డ్రైవర్ వెంకట రమణయ్య ఒంటరిగా ఉన్న మహిళా టీచర్ అని చూడకుండా విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసి, నగలు దోచుకుని పరారవ్వడం సభ్యసమాజం తలదించుకునే చర్యగా యూనియన్ నాయకులు రక్షించాల్సిన వాహన డ్రైవరే భక్షకుడిగా మారడం తీవ్ర ఆందోళనకరం. ఈ దుర్ఘటననుపి ఆర్‌టియు సంఘము తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనకు పాల్పడిన డ్రైవర్ నుఅరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలి. మారుమూల ప్రాంతాలకు వెళ్లే మహిళా ఉద్యోగులు దయచేసి ఆభరణాలు నిర్వహణపై మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

## పిఎసిఎస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవటగుంట సింగిల్‌విండోకు శాశ్వత భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా సహకార బ్యాంక్‌ను సింగిల్ విండో చైర్మన్ బోడిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ సూచనల మేరకు చవటకుంట సింగిల్‌విండో శాశ్వత భవన నిర్మాణానికి, వాణిజ్య విభాగం కోసం షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని జిల్లా సహకార బ్యాంకు ఉన్నత స్థాయి అధికారులను ఆయన కోరారు.



## రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి పర్యటన : కలెక్టర్





**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవల అమలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. తిరుపతి ఆర్డీవో రామ్మోహన్‌తో కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించి సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పర్యటనలో భాగంగా కడప-రేణిగుంట జాతీయ రహదారి పరిధిలోని కుక్కలదొడ్డి, ఉప్పరపల్లి ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డువిస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకొని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. భద్రతా చర్యలు పాటిస్తూ రవాణా సౌకర్యాలు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. శెట్టిగుంటలో ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన కలెక్షన్ పాయింట్‌ను పరిశీలించి, రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపర్చే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉప్పరపల్లి వద్ద పండిస్తున్న వాటర్ మెలన్ (కర్బూజ) తోటలను సందర్శించి రైతులతో పంటసాగు విధానాలు, దిగుబడి, మార్కెట్ పరిస్థితులపై చర్చించారు. అలాగే అరటి సాగు తోటలను పరిశీలించి సాగుపద్ధతులు, నీటి వినియోగం, దిగుబడులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు లాభసాటి పంటలను సాగు చేయడానికి ఆసక్తి చూపాలని, ఉద్యానవనశాఖ సలహాలను పాటించాలని సూచించారు. పర్యటనలో భాగంగా శెట్టిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్యసేవలు సమర్థంగా అందుతున్నాయా, ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి స్పష్టంచేశారు. అవసరమైన సదుపాయాలు, పరిశుభ్రత, సేవల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన అభివృద్ధి పనులు, వ్యవసాయరంగ అభివృద్ధి, ఆరోగ్యసేవల మెరుగుదల వంటి అంశాలపై జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, డి ఎమ్ అండ్ హెచ్‌ఓ బాలకృష్ణనాయక్, రైల్వే కోడూరు తహసీల్దార్ అమరనాథ్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగంపేట మైన్స్‌ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్





**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారి శ్రామిక కార్య కలా పాల పురోగతిని పరి శీలించేందుకు ఆర్డీఓ రామ్మోహన్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఓబుల వారిపల్లె మండలం పరిధిలోని మంగంపేట మైన్స్ ను సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏపీఎండీసీ నిర్వహిస్తున్న గనుల కార్యకలాపాలపై చీఫ్ ప్రాజెక్టు అధికారి గోపినాథ్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గనుల నిర్వహణ, ఉత్పత్తి, భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణ, స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.అనంతరం భూసేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, చట్టబద్ధంగా ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ శాఖ, భూగర్భ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ బి రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, ఆర్ఎస్, దేవాదాయ శాఖ తదితర విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయంపై చర్చించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, విద్యుత్ సరఫరా, ప్రజా సౌకర్యాలు, ఆలయ పరిపాలనకు సంబంధించిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులు ప్రజలకు ప్రయోజనం చేకూరేలా సమయపాలనతో పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం పెంచాలని పేర్కొన్నారు. గనుల కార్యకలాపాలు పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ, స్థానిక ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బాలాజీ నాయక్, ఓబులవారిపల్లి తాసిల్దార్ యామిని రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ బి రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, ఆర్ఎస్, దేవాదాయ శాఖ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసి సింహ గర్జన సభను విజయవంతం చేయండి..



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట పట్టణంలో బిసి వై, పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకా రమణయ్య ఆధ్వర్యంలో గురువారం విలే కర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి వై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పర్వేక్షణలో ఈ 22 తేదీన విజయవాడలో జరిగే బీసి, సింహ గర్జన సభ ను విజయవంతం చేయాలని సూళ్లూరుపేట నియోజిక వర్గంలోని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజ్యాతి కారం కోసం బడుగు బలహీన వర్గాల కోసం మా నాయకుడు పోరాడు తున్నాడని దానికి మనమందరం ఆయనకు ఆయన ప్రవేశ పెట్టిన పార్టీని బలోపేతం చేయాలన్నారు. అదే విధంగా ఎన్నికల సమయాల్లో మంత్రి లోకేష్ బిసి లకు ఇస్తామన్న 44 శాతం రిజర్వేషన్ల పై, బిసి కార్పొరేషన్ , పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాష్ట్ర మహిళా కో కన్వీనర్ హిమ బిందు పేర్కొన్నారు. అనంతరం వాల్ పోస్టర్లను విడదల చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు యం. రాజా, వీరాస్వామి పాల్గొన్నారు.

# డిఎల్డిఈఓ చే పంచాయతీ కార్యదర్శులకు సత్కారం

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలంలో నూరు శాతం పన్నులు వసూలు చేసిన తొమ్మిది మంది పంచాయతీ కార్యదర్శులను డిఎల్డిఈఓ సత్కరించారు.నిర్దేశించిన గడువులో గ్రామపంచాయతీలలో వంద శాతం పన్నులు వసూలు చేసిన 9 మంది పంచాయతీ కార్యదర్శులను పలమనేరు డివిజనల్ అభివృద్ధి అధికారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య డివిజనల్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించారు.చామనేరు, ముదరంపల్లి, పెద్దారికుంట, రాజుపల్లి, నిడిగుంట, పెద్దపంజాణి, పెద్ద వెలగటూరు కరసనపల్లి, మాదనపల్లి పంచాయతీ కార్యదర్శులు వాణి, జయశ్రీ, జనార్దన్ రెడ్డి, రిజ్వానా, మహేందర్ రెడ్డి, లత, పద్మనాభ రెడ్డి, జయ కృష్ణ లను ఈ సందర్భంగా డిఎల్ఈఓ ఘనంగా సత్కరించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను పాటించడంలో, పంచాయతీ సుపరి పాలనలో పంచాయతీ కార్యదర్శులు సమర్ధవంతంగా పనిచేయాలని, బాగా పనిచేసే వారికి ప్రభుత్వంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, మిగతా పంచాయతీ కార్యదర్శులు కూడా ఫిబ్రవరి 15వ తారీఖు లోగా శాతం పన్నులు వసూలను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజి, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడి కార్యకర్తల డిమాండ్




**శాంతిపురం, మేజర్‌న్యూస్** అంగన్వాడి వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని శాంతిపురం మండల అంగన్వాడీ వర్కర్ల యూనియన్ నాయకురాలు యశోద పేర్కొన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం శాంతిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కు సంబంధించిన శాంతిపురం, రామకుప్పం మండలాల అంగన్వాడీ వర్కర్లు ఆయాలు నిరసన చేశారు. ఈ సందర్భంగా మండల సచివాలయ ఆవరణలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు మరియు వాటి నియమాలను రద్దు చేయాలి.అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీలను కార్మికులగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలి.50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్ సరైన సదుపాయాలు మంచి నాణ్యమైన ఆహారం సరైన ఫ్రీ స్కూల్ విద్యతో సంస్థాగతికరించాలి.ఈసీసీఈ హక్కుల కోసం చట్టం చేయాలి.అంగనవాడీలకు నెలకు 26,000 కనీస వేతనం మరియు 10000 పెన్షన్ ఇవ్వాలి.రిటైర్డ్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చట్టం అమలు చేయాలి.ఐసిడిఎస్ ను ఏ రూపం లోనూ ప్రవేటిరించరాదు. ఎఫ్ ఆర్ ఎస్ యొక్క ఈ కేవైసీ పేర్లతో తొలగించరాదు డిజిటలైజేషన్ ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లను వేధించరాదు.అంగన్వాడి వర్కర్లు హెల్పర్లను ఐసిడిఎస్ కు సంబంధంలేని అదనప పనులైన బిఎల్ఓ డ్యూటీలు పెన్షన్ పంపిణీ అప్పగించరాదుఅన్ని ప్రజా వ్యతిరేక బిల్లులు చట్టం ఎన్ ఈ ఎఫ్ 2020, ది రాంజీ చట్టం 2025, శాంటీ చట్టం 2025, విద్యుత్ సవరణ బిల్లు 2025, విత్తన బిల్లు 2025, వికసిత్తు భారతదేశ అధష్టాన బిల్లు 2025 లను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

# సమిష్టి సహకారంతో అభివృద్ధి బాటలోకి కేంద్ర సహకారబ్యాంకు

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గం, ఉద్యోగులు సమిష్టి సహకారంతో చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను అభివృద్ధి బాటలోకి తీసుకుపోనున్నట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అర్ధ సంవత్సరపు మహాజన సభ సమావేశము నిర్వహించడమైనది. ఈ మహాజన సభ లో బ్యాంకు యొక్క పరిపాలన నివేదికను పరిశీలించి ఆమోదించడమైనది. 2026-27వ సంవత్సరమునకు అంచనా ఆదాయ ప్లను ఆమోదించడమైనది. 2026-27వ సంవత్సరపు ఖర్చు అంచనాలను ఆమోదించారు. ఈ సంవత్సరము బ్యాంకు రూ.4,460 కోట్లు వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని అందులో రూ.1,260 కోట్లు డిపాజిట్లు మరియు రూ.3,200 కోట్లు వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఋణాలు అందించనున్నారని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యందు మంజూరు కాబడిన అన్నిరకాల ఋణముల బట్వాడా గూర్చి చర్చించబడినది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యందు హెచ్ ఆర్ పాలసీని అమలు పరుస్తూ ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుటకు తీర్మానించడమైనది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిలువ నగదు ను తగ్గించడానికి యాక్షన్ ప్లాన్ తయారుచేసి అమలు పరచుటకు తీర్మానించడమైనది.ఈ మహాజన సభ సమావేశమునకు డిసిసిబి ముఖ్య కార్యనిర్వహణ అధికారి శంకర బాబు, జి. యం. లు, డి. జి. యం.. ఎ.జి.యం.లు, సహకార సంఘాలు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీఇఇయు (1104) 77వ ఆవిర్భావ దినోత్సవం



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** గురువారం ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లా యిస్ యూనియన్ (ఏఎఇఇయు-1104) 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వ హించారు.ఈ సంద ర్భంగా డిస్కం సెక్రటరీ వి.దేవేంద్ర రెడ్డి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎస్పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ అయుబ్ ఖాన్ చేతుల మీదుగా ప్రారంభించారు.అలాగే స్థానిక అరవింద్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఐక్యం నిర్వ హించి 208 మందికి కంటి పరీక్ష నిర్వహించి,ఐదు మందికి సర్జరీ సచేయాలని వైద్యులు తెలిపారు. అదేవిధంగా 48 మంది సభ్యులకు నామమాత్రపు ధరతో కళ్ళజోళ్లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ రామ్మో హన్,సీజీఎంలు కృష్ణారెడ్డి, రమనా దేవి,మురళి, జిఎం జగన్నాథ్ రెడ్డి, తిరుపతి సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు, తిరుపతి సర్కిల్ డిఈటి వాసవి లత, తిరుపతి ఆపరేషన్ అండ్ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్ రెడ్డి, రెడ్డప్ప, తిరుపతి సర్కిల్ ఎస్ఏఓ శ్రీనివాసులు,తిరుపతి సర్కిల్ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు మునస్వామి, గోవిందన్, శ్రీరాములు, జాఫర్, బాలకృష్ణ, లోకాద్రి, వేణుగోపాల్, నందగోపాల్, దామోదర్ రెడ్డి, హరికృష్ణ, చక్రపాణి,సురేష్ ,శేఖర్, పద్మనాభ రెడ్డి, రాజశేఖర్, యశ్వంత్, బాల, రమేష్, సుబ్రమణ్యం, బాలాజీ, జాఫర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెట్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోపీలు అందజేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా చిత్తూరు తిరుపతి జిల్లాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు ఉద్యోగస్తులకు జరుపబడిన స్పోర్ట్స్ మీట్ నందు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించబడి పురుషుల విభాగంలో సీనియర్స్, జూనియర్స్ మహిళల విభాగాలలో ప్రతిభ కనబరచి విన్నర్స్ రన్నర్స్ గా గెలిచినవారికి తిరుపతి పట్టణము నందలి "కచ్చపి ఆడిటోరియం" నందు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఐఏఎస్ చేతుల మీదుగా ట్రోఫీలను బహూకరించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ క్రీడల ప్రాముఖ్యత గురించి ప్రసంగిస్తూ, ఈరోజు ఈ క్రీడా సంబరంలో పాల్గొనడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. విధుల నిర్వహణతో పాటు క్రీడలు కూడా జీవితంలో అత్యంత ముఖ్యమైనవి. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు టిమ్ వర్క్ ను నేర్పుతాయి. ఈ క్రీడా దినోత్సవాన్ని చాలా అద్భుతంగా, క్రమశిక్షణలో నిర్వహించిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు నా ప్రత్యేక అభినందనలు. మూడు రోజుల నుండి ఎంతో ఉత్సాహంగా, క్రీడాస్ఫూర్తితో ఆడిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారిని చూస్తే నాకు చాలా గర్వంగా ఉంది. గెలుపోటములను సమానంగా స్వీకరించడం క్రీడల్లోనే నేర్చుకోగలము. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారిని రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని, మన జిల్లాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు, భాగస్వాములైన ప్రతి



ఒక్కరికి ధన్యవాదాలు. ఈ స్పోర్ట్స్ మీట్ నందు డిప్యూటి కమీషనర్, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు, చిత్తూరు తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మినిస్టీరియల్ ఆఫీసు సబార్డినేట్ కాడర్ ల నుండి (200) మంది ఈ క్రింద తెలుపబడిన వివిధ క్రీడా విభాగాలలో పాల్గొనడం జరిగినది.

# నిరాశ్రయుల పట్ల సేవాభావంతో మెలగండి

## – కమిషనర్ ఎన్. మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నిరాశ్రయుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. గురువారం రాత్రి పట్నూల్ వీధి వద్ద మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ వారికి అందుతున్న సౌకార్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను రుచి చూసి వడ్డించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరాశ్రయుల పట్ల సేవాభావంతో వ్యవహారించాలని తెలిపారు. వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ కావాలని అడిగారని ఏర్పాటు చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట మెప్మా సి.ఎం.ఎం. లు కృష్ణవేణి, సోము, అమ్మ సేవా ట్రస్ట్ నిర్వాహకులు, ఉన్నారు.




# హాస్పటల్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కార్వేటి నగరం: మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం కత్తెర పల్లెలో ఆసుపత్రి భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం కత్తెర పల్లెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఅద్దె చెల్లించి ప్రైవేట్ బిల్డింగ్లో నడుస్తోంది ఈ మేరకు ప్రభుత్వం తరఫున పక్కా భవనం నిర్మించడం కోసం జిల్లా కలెక్టర్ గురువారం రెవెన్యూ సిబ్బంది ఎంపీడీవో వైద్య సిబ్బందితో కలిసి స్థలాన్ని రెండు మూడు చోట్ల పరిశీలించారు. అలాగే ప్రైవేట్ భవనంలో అద్దెపై నడుస్తున్న ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్య సిబ్బందితో సమస్యలు గురించి చర్చించారు కలెక్టర్ తో పాటు తాసిల్దార్ కే నాగరాజు ఎంపీడీవో టి చంద్రమౌళి డాక్టర్లు డాక్టర్ హేమశ్రీ, డాక్టర్ భువనేశ్వరి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, వైద్య సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.